30286

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ప్రముఖ మహాపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

కాఫీ ప్రేమికులారా! మీ గుర్తింపుకు-
సిరిటోన్
అచ్చము మనోహరమైన కాఫీ కూడ లభిస్తున్నది!
ఈ అత్యుత్తమ పానీయం తీసుకోవడం వలన కలిగే ఆనందాలు కోరి సిరిటోని (టీ) అడుగుతారు.
సిరిటోన్ పుష్కలమైన కాఫీతో కూడ లభిస్తున్నది.

Regd. H. NO. 506 FOUNDER : DESODDHARAKA R. NAGESWARA RAO సంపుటం 55. సంచిక 191

విజయవాడ, సోమవారం 14—10—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు 12 పైసలు

"ప్రత్యేక తెలంగాణా నినాదాలు రాష్ట్ర శ్రేయస్సుకు మంచిదికాదు"

శ్రీయుతులు సిద్దారెడ్డి, చొక్కారావు, మెల్కోటె, అక్బర్ అలీఖాన్‌ల తీవ్ర హెచ్చరిక

ప్రభుత్వ డాక్టర్లకు నాన్ ప్రాక్టిసింగ్ అలవెన్సు

జీతంలో 50 శాతం మంజూరుకు ముఖ్యమంత్రి సుముఖత

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13: రాష్ట్రంలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నాన్ ప్రాక్టీస్ భత్యంగా వారి జీతంలో 50 శాతం ఇవ్వటానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

అసిస్టెంటు సివిల్ సర్జనుల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకొన్నప్పుడు వారి జీతాల పునర్వ్యవస్థీకరణ గురించి తాము తమవంతు పరిశీలించగలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారట. కేంద్ర ఉద్యోగుల వైద్యశాలలందుండి తమకు లభిస్తున్న ఆదాయాన్ని గూడా వదులుకొనటానికి సిద్ధంగా వున్నామని, ఆ మొత్తం (35 లక్షలు వినియోగించి రమ జీతాలు పెంచాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ డి. ఎల్. ఎన్. ప్రసాదరావు అధ్యక్షతన సివిల్ అసిస్టెంటు సర్జన్లు రెండు రోజుల పర్యవేక్షణ సమావేశం నేడు ముగిసింది. సమావేశంలో రాష్ట్రంలో నలుమూలలనుండి సుమారు 200 మంది ప్రతినిధులు హాజరైనారు.

ప్రతినిధివర్గం కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌ను, రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ అన్నారీని కలుసుకున్నారు.

ప్రయివేటు ప్రాక్టీసుపై ప్రభుత్వం విధించిన నిషేధం అమలులో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఈ సంఘం తన సభ్యులను విజ్ఞప్తి చేసింది.

పరిష్కరించ వలసిన సమస్యల సహృద్భావపరిశీలనకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 13—

రాష్ట్రాభివృద్ధిలో తెలంగాణాకు జరుగవలసిన న్యాయం జరుగడంలేదన్న ఆందోళనతో ప్రత్యేక తెలంగాణా ఏర్పడాలని కొన్ని వర్గాలు లేవదీస్తున్న వివాదాన్ని నేడిక్కడ పలువురు తెలంగాణా నాయకులు ప్రస్తావించారు.

ఈ దోరణిలో ఆలోచనలు కొనసాగడం రాష్ట్ర శ్రేయస్సుకు ఏ మాత్రం మంచిది కాదని వారు గట్టిగా హెచ్చరిక చేశారు.

నేటి ఉదయం ఇంజనీర్ల సంస్థ ఆవరణలో జరిగిన హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం 19వ వార్షిక సమావేశం ప్రారంభోత్సవ సభలో ఉద్యోగాల విషయంలో తెలంగాణా ఇంజనీర్లకు జరుగుతున్న అన్యాయాన్ని గూర్చి ప్రస్తావన వచ్చినప్పుడు చిన్నచిన్న సమస్యలు గోరంతలు, కొండంతలుగా చేసుకున్నందు వలన వాటికి పరిష్కారం లభించకపోగా అదనపు సమస్యలు తలఎత్తి గలవని జ్ఞానక ముంచి కొనవలసిందిగా వారు హెచ్చరించారు.

ఈ ప్రస్తావనను హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం కార్యదర్శి శ్రీ కె. అనంతరెడ్డి, సమావేశ ప్రారంభంలో లేవదీశారు. సంఘ కార్యకలాపాలను గురించి వివరిస్తూ వివిధ సాంకేతిక సంబంధమైన ఉద్యోగాలలో నియామకం, ప్రమోషన్‌ల విషయంలో తెలంగాణా ఇంజనీర్లకు దశాబ్దం కాలంగా చాలా అన్యాయం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

తెలంగాణా మొత్తం అభివృద్ధి విషయంలో ప్రజలు కూడా ఆసంతృప్తులై ఉన్నారని తెలుసుకుని ప్రభుత్వపు ఉదాసీనతతో పాటు కొన్ని సంస్థల్లో యీ నష్టం తెలంగాణా ప్రజల దురదృష్టమేనా నిజమే ఏక కంఠంతో ప్రభుత్వం వారికోర్కెలు అంగీకరించేటట్లు చేయవలసి ఉంటుందని ఉద్రేకంతో కూడిన హెచ్చరిక చేశారు.

సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ సిద్దారెడ్డి తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు పార్లమెంటు సభ్యులు శ్రీ జి. ఎస్. మెల్కోటే శ్రీ అక్బర్ అలీఖాన్ ప్రసంగించారు.

సమావేశాన్ని ప్రారంభించిన నీటి పారుదల శాఖామంత్రి శ్రీ సిద్దారెడ్డి యీ రకమైన దోరణులపై చాలా విచారం వ్యక్తపరిచారు.

"ఈ వివాదాన్ని ఎంత లోతుగా మనం మర్చిపోతే అంత మంచిదని మంత్రి స్పష్టం చేశారు. ఇటువంటి ప్రసంగాల వలన ప్రభుత్వ కృషిని అటంకి పర్చటం తప్పించి మరి ఎటువంటి ప్రయోజనం కలుగదని చెప్పారు.

ఆంధ్ర తెలంగాణా అన్న విషయం పాత విషయం. అది గత చరిత్ర. కొన్ని ఉద్దేశ్యాలతో భాషా రాష్ట్రాలు ఏర్పాటు జరిగింది. ఇప్పుడు ఆ వివాదాన్ని గురించి త్రవ్వుకుని, తర్కవితర్కలు చేసుకుని లాభంలేదు. ఉన్న సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో సమస్యలు తలఎత్తకుండా ఎలా చెయ్యాలో ఆలోచించుకోవటం ఇప్పుడు మన కర్తవ్యం అని శ్రీ సిద్దారెడ్డి హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ విడుదిన తరువాత తెలంగాణా ప్రజలకు జరుగ వలసిన న్యాయం పూర్తిగా జరుగడం లేదనే ఆందోళన వుండవచ్చుగానీ యీ విధంగా వుద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని భావించడం భావ్యంకాదని మంత్రి పదే పదే చెప్పారు. ఇటువంటి దురుద్దేశం ఎవరికీ లేదని ప్రజలను గుర్తించమని అన్నారు.

"నలుగురు తెలంగాణా వారికి ప్రమోషన్‌లువస్తే ఏమిటి? నలుగురు ఆంధ్ర వారు చీఫ్ ఇంజనీర్లు అవుతే ఏమిటి? నిజానికి నీటిపారుదల శాఖలో రోడ్లు భవనాల శాఖలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలలో ఆంధ్రులు ఎవరూ లేరు. అంతా తెలంగాణా వారే. ఇంకా పరిశీలిస్తే ఆంధ్ర కోటాలో ఎన్నికై పని చేస్తున్న తెలంగాణా వారు కొందరు వున్నారు. మరి వారిని ఆ ఉద్యోగం నుంచి తొలగించమంటారా? ఇంతటితో సమస్య తీరుతుందా? ఈ దృక్పథంలో మీరు ఆలోచించటం మంచిదికాదు.అని మంత్రి చెప్పారు.

సీనియారిటీ విషయంలో సమగ్ర జాబితా తయారు చేయటానికి ప్రభుత్వం అనేక రకాల ఆటంకాలు ఎదుర్కొంటున్నదని ఆయన అన్నారు. ఇందులో కొంత గందరగోళం జరుగుతున్న విషయం నిజమేనని చెప్పారు. తదుపరి జనేమలు కోర్టులకు వెళ్ళడంతో ప్రభుత్వ కార్యకలాపాలు ఆటంకం కలుగుతున్న దన్నారు. ఏమైనప్పటికీ ప్రభుత్వం తెలంగాణాలో ఉద్యోగుల విషయంలో ఎటువంటి అలజ్యాన్ని చూపడం లేదని చూపదని శ్రీ సిద్దారెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణా ఉద్యోగులు ముఖ్యంగా ఇంజ

(మిగతా 3 వ పేజీలో)

శాసన సభ్యుల హక్కు వినియోగం

పరిమితి తెలిసి మెలగాలని కేంద్ర మంత్రి రాంసుభాగ్ సింగ్ హెచ్చరిక

సిమ్లా, అక్టోబరు 13:

శాసనసభ్యులు, శాసనసభలో తమ హక్కులను వినియోగించుకునేటప్పుడు తమ పరిధులకులోబడి ప్రవర్తించాలని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి డాక్టర్ రాంసుభాగ్ సింగ్ నేడు విజ్ఞప్తి చేశారు.

చాలా సందర్భాలలో సభలు గందరగోళం, కార్యకలాపాలు వాయిదా, అసంగత విషయాల ప్రస్తావన సృష్టించే అల్పమైన అభ్యంతరాలను లేవనెత్తడం వల్ల సభ్యుల ప్రతిష్ఠ సభ ప్రతిష్ఠ దిగజారుతుందని ఆయన చెప్పారు

పార్లమెంటు గడిపే ప్రతి నిమిషం కాలానికి ప్రజలు భారీగా డబ్బు చెల్లిస్తున్నారని గుర్తు చేస్తూ, ఎన్నికైన వారు కాలాన్ని వృధా చేయడం న్యాయం కాదని డాక్టర్ సుభాగ్‌సింగ్ అన్నారు.

జమ్మూ, కాశ్మీర్, హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌ల శాసనసభ్యులు, ఢిల్లీ నగర పాలక మండలి సభ్యులకు ఏర్పాటైన ఎనిమిది రోజుల బోధనా గోష్ఠిని ప్రారంభిస్తూ, ఆయన పై విధంగా చెప్పారు. గత ఏడాది జరిగిన ఆరవ అఖిలభారతసమావేశాల మరో సభ సిఫార్సు ననుసరించి రాజ్యాంగ, పార్లమెంటరీ విషయాల అధ్యయన సంస్థ ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది.

కొత్త శాసన సభ్యులకు పార్లమెంటరీ విధానం సమకూర్చడానికి యిలాంటి సదస్సులు అవసరమని డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ చెప్పారు.

పార్లమెంటులోను, శాసన సభల్లోను అభిప్రాయ ప్రకటనకు పూర్తి స్వేచ్ఛ ఉన్నప్పుటికీ సభ్యులు శాసన సభలోకి రాగానే వారు పార్టీ నడేకేష్ సన్నిహిత పర్యవేక్షణలోకి వస్తారని, తరచుగా వారివారి వ్యక్తిత్వాలను పార్టీ క్రమశిక్షణతో విలీనం చేయవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నలు వేయడం, చర్చల్లో పాల్గొనడంలోకూడా కొందరుసభ్యులు తమకు పాలినంత అవకాశం యివ్వలేదని నిరాశపడుతుంటారని ఆయన అన్నారు.

సభ కార్యకలాపాల నిబంధనలు సభ్యులు చదివినంతగా తెలియక పోవడం దీనికి కారణం కావచ్చునని మంత్రి అన్నారు. అందువల్లనే వారు, తమ వియోగక వర్గాలలో ప్రజలు ఆశించే విధులను నిర్వహించలేక పోతున్నామని భావిస్తుంటారని ఆయన వివరించారు. ఇలాంటి అపోహను తొలగించడానికే ఈ సదస్సు నూచించబడిందని ఆయన తెలిపారు.

సభాపతి తీర్పు అన్నింటిని ఎలాంటి సంకోచం లేకుండా ఆమోదించవలసిందని ఆయన కోరారు. సభా కార్యకలాపాల నిబంధనలు ఎంత సమగ్రంగా, తీవ్రంగా వున్నప్పటికీ, అన్ని పరిస్థితులకు లగి ఉండవని, అలాంటి సందర్భాలలో సభాపతి తీర్పు శిరోధార్యమని ఆయన చెప్పారు.

పార్టీ ఫిరాయింపులను గురించి ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్య మూలాన్ని లిబిదేస్తున్న ఈ రుగ్మతను నివారించడానికి మార్గం కనుగొనడానికి గట్టిగా కృషి చేయవలసిందని ఆయన కోరారు.

ప్రభుత్వ కార్యకలాపాన్ని కుణ్ణంగా తెలుసుకొని ఇందులో ఏ సమస్యనీ పరిష్కారమని అందువల్ల ప్రతిపార్టీ లో సభ్యులు వ్యక్తిగత అవసరాలు, శక్తియుక్తులు, నిర్దేశించి చూపుకుని, అయా ప్రత్యేక రంగంలో వారిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

అవసరమైన అధికారి నియమించడానికి కేవలం పార్టీలు కొద్ది మంది సభ్యులతో ప్రత్యేకమైన ఈ విషయ నిర్ణయ సంఘాలను నెలకొల్పుకోవాలని ఆయన సూచించారు.

దాదాపు వంద మంది శాసనసభ్యులు, కొన్ని రాష్ట్రాల సభాధ్యక్షులు ఈ సమస్యపరిశీలనలో పాల్గొంటున్నారు. ఇతర ప్రాంతాలలో కూడా ఇలాంటి సమస్యలు నిర్వహణ చేయాలని సంస్థ దృష్టి నున్నది. (జనా. సర్. వి)

కృష్ణా పుష్కరాలకు విరిగి యాత్రికులు

విజయవాడలో రద్దీ పై ఎగుడలు: ట్రాఫిక్ నిబంధనలవల్ల బాధలు

విజయవాడ, అక్టోబర్ 13:

"ఈ కృష్ణాపుష్కరం రెండవరోజున నిన్నటికన్నా సుమారు రెట్టింపు జనం కృష్ణాస్నానం చేసినట్లు అందనా వేయబడుతోంది. పుష్కరం స్నానాల రేవులో కనీసం లక్షన్నర మంది, దుర్గా స్నానాలరేవులో కనీసం 1 లక్షమందికి పైగా స్నానం చేసినట్లు చెప్పబడుతోంది."

నిన్నటి రోజు మొదటి రోజు కావటంతో కొత్తమోజుమీదకాబోలు స్నానాల తెల్లవారుఝామున రెండు గంటలకే ప్రారంభమయాయి. కాని యీ రోజు అలాకాక ఉదయం 4.30, 5 గంటలకు తాళీగా స్నానాలు ప్రారంభించారు. 5 గంటలనుండి 7 గంటల దాకా స్నానాల రద్దీ తట్టుకోవటం కష్టం అయిపోయింది. పోలీసు బందోబస్తుకు అలవి కాక పోయింది. రేవుకు ముందు స్నానాలు చేసేవారు వచ్చే ఖాళీ స్థలమంతా కిక్కిరిసి పోయింది. ప్రవేశ స్థలములోనే కొందరిని ఆపివేసి లోపలస్థలం కొంత ఖాళీ అయిన తరువాత వారిని ప్రవేశింపచేయవలసి వచ్చింది.

నిన్న స్నానంచేసిన వారిలో ఎక్కువ మంది స్థానికులే. కాని యీ రోజు ఎక్కువ మంది పొరుగు ప్రాంతాలవారు స్నానాలు చేశారు. నిన్నటి నుండి యితర ప్రాంతాలనుండి ప్రత్యేక రైలుకు, బస్సుకు వందలాది యాత్రికులు విజయవాడ పట్టణం ప్రవేశిస్తున్నారు. యాత్రికులరద్దీ యీ రోజు కూడా 2 వ టవునుకన్నా 1వ టవునులోనే ఎక్కువగా వుంది. ఈ రోజు స్నానంచేసిన వారిలో కూడా స్త్రీలే ముందంజ వేశారు. కొంత మంది యాత్రికులు స్నానానంతరం రోడ్డు మీద పోతూ విలాసం కోసం విసోడంగా పిల్లల చేత సర్కసు ఫీట్లు చేయిస్తున్నారు. ఒక గృహస్థు తన చిన్న కుమారుని తన తల మీద కూర్చోబెట్టుకుని రెండు చేతులు పట్టి కొంత సేపు ఆనందంగా కాలం గడిపితే, ఒక జంట తమ పిల్లలను తమ రెండు చేతులతో రోడ్డుమీద ఉయ్యాల వూస్తూ వెళ్ళారు.

ట్రాఫిక్ నిబంధనలవల్ల మాత్రం ప్రజలు ముఖ్యంగా పడ్డతరగతి ప్రజలు ఎంతో బాధపడ తున్నారు. రిక్షా ప్రయాణీకుల ఖర్చు ఎక్కువ. రిక్షా డ్రయివరుకు ఎక్కువ దూరం త్రిప్పటం ప్రయాస మాత్రమేకాక,ట్రాఫిక్ కానిస్టేబుల్స్ నిబంధనలను సరిగా అర్థం చేసుకుని అమలు చేస్తున్నారా అని అనుమానం కూడా కలుగుతోంది. స్నానాలు ముగించుకున్న యాత్రికులు గాంధీనగర్ సెంటర్‌లో సంజీవరెడ్డి విగ్రహం (యిప్పుడు గణపతి విగ్రహం) వద్దనుండి అలంకార్ టాకీస్‌వరకు అక్కడనుండి అన్నివాహనాలవారు తమయిష్టం వచ్చినట్లు, ఒకే మార్గం ట్రాఫిక్ రూలు ప్రకారం పోవటానికి ట్రాఫిక్ నిబంధనలు అనుమతిస్తుంటే, అలంకార్ టాకీసువద్దనున్న ట్రాఫిక్ ఉద్యోగులు మిగతా కాంవాహనాల స్థానంలో ఓపెంటు రోడ్ మీదుగా అన్ని దారినమాబంగండా ఏలూరు రోడ్డుకు పోనిస్తూ, ఒక రిక్షావారిని మాత్రమే సాంబమూర్తి రోడ్డుమీదుగా బ్రహ్మానంద రెడ్డి బ్రిడ్జి మీదుగా విజయాటాకీస్‌వద్ద ఏలూరు రోడ్డు చేరుకోవాలని నిర్బంధిస్తున్నట్లు చెప్పబడుతోంది.

టిక్కెట్టుల గృహం నిర్మాణం అయినా నిన్నంతా రేవుంవద్ద బాటుగా టిక్కెట్టులు వున్నారు. కాని నిన్న సాయంత్రం నుండి వారిని క్రమంగా టిక్కెట్టుల గృహానికి మరికొన్నారు.

ఈ రోజు స్నానాల రేవు వద్ద చేరిన వేలాది యాత్రికులలో 14 మంది పిల్లలు నూరు పడ్డారు. అతి ప్రయత్నం మీద 13 మంది కనిపించారు. కాని 5 సంవత్సరాల బాలిక మాత్రం కని పించలేదు.

భారత నౌకాదళ విస్తరణకు ఆధునికీకరణకు చర్యలు

త్వరలో మరో మూడు జలాంతర్గాముల సేకరణ: విశాఖపట్నంలో యుద్ధ నౌకల నిర్మాణ కేంద్రం నెలకొల్పే యోచన

న్యూఢిల్లీ, అక్టోబరు 13:

వచ్చే దశాబ్దిలో ఆసియాలో గణనీయమైన దళంగా రూపొందదలచిన నౌకాదళ అభివృద్ధి ప్రణాళికలను భారత నౌకాదళం చేపట్టింది.

మన దేశపు 5600 కిలో మీటర్ల కోస్తా తీరాన్ని పరిరక్షించేందుకు నౌకాదళం ఇంకా అభివృద్ధి చెందవలసిఉన్నది. సింగపూర్,సిడెన్‌లోని తన నౌకా స్థావరాలను ఉపసంహరించుకోవాలని బ్రిటన్ నిర్ణయించుకోవడం, ఇటీవల చైనావో కుమ్మక్కయి వ్యవహరిస్తున్న పాకిస్తాన్ నౌకాబలం పెరగడం కారణంగాభారత నౌకా బలాన్ని శీఘ్రంగా పెంపొందించాలని నిర్ణయం తీసుకున్నారు.

త్వరలో మూడు జలాంతర్గాములు భారత్‌కు అందనున్నవి. ప్రస్తుతం భారత్‌కు ఒక జలాంతర్గామి మాత్రమే వున్నది.

మన నౌకా దళంలోని కొన్ని నౌకలు పాత బడిపోయినవి. వీటిలో ఐ. ఎన్. ఎస్. ఢిల్లీ ఒకటి. దీనికి నౌకాదళం ముద్దుగా పెట్టిన పేరు "వృద్ధస్త్రీ" గతవారం అరేబియన్ సముద్రంలో జరిగిన నౌకా విన్యాసాలలో విజయాలను చూరగొన్న "గ్రాసీ" నౌకత్వరలో విశ్రాంతి తీసుకొనబోతున్నది. అయితే కొత్త వారికి శిక్షణనిచ్చే కార్యక్రమాలకుదీనినిఉపయోగిస్తారు.

భారత్‌లో నిర్మించిన మొదటి యుద్ధ నౌక 1970లో మజగాన్ డాక్‌ల వద్ద జల ప్రవేశం గావింపబడుతుంది. 1971లో ఇది పూర్తిగా కార్యక్రమాలనిర్వహణనుచేపడుతుంది. ప్రతిపాదిత మజ గాన్ వద్ద కనీసం ఒకయుద్ధ నౌక నిర్మింపబడుతుంది.

నౌకాదళం ఆయుధాలు స్వయం సమృద్ధం చేయడానికి చర్యలు తీసుకున్నారు. 1971లో మొదటి యుద్ధ నౌక వచ్చినపుడు దానిలో బ్రిటన్‌లో తయారైన ఆయుధాలు సుదుగుండు సామాగ్రి చాలా వరకు ఉంటాయి. అయితే ప్రస్తుతం సమానా దళంలో ఉన్నచివరియుద్ధనౌకతయారైనప్పుడు,దానిలో భారత ఆయుధ కర్మాగారాలలో తయారైన ఆయుధాలే ఉంటాయి.

విశాఖపట్నం వద్ద యుద్ధ నౌకల నిర్మాణ కేంద్రం ఏర్పాటుకు కూడా నౌకాదళం పథకరచనలు ఉన్నాయి. విశాఖపట్నం కేంద్రంలో పెద్ద నౌకలను నిర్మించడంతో పాటు, జలాంతర్గాముల సరమ్మతు కూడా చేస్తారు.

కొచిన్‌లో ఒక నౌకాదళ శిక్షణ పాటశాలను నెలకొల్పుతారు. ప్రతిఏటా ఇక్కడ 90 మంది నౌకాదళ అధికారులకు శిక్షణ ఇస్తారు. ఇప్పుడు ఖడక్‌వాస్లా వద్ద 60మందికి శిక్షణ ఇస్తున్నారు.

ఆసియాలో ఏ నౌకాదళం సవాలునైనా ఎదుర్కొనేందుకు తగిన స్థోమతును భారత నౌకాదళం కలిగి ఉండాలని అధికారులు భావిస్తున్నారు. దీనికిగాను అరేబియా సముద్రంలోను, బంగాళాఖాతంలో తగినంత మేరకు ఆధునికమైన నౌకాదళం ఉండాలి.

1965లో భారత్—పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధం సందర్భంలో కొన్ని ఆసియన్ దేశాలు పాకిస్తాన్‌కు నౌకా దళ సహాయం చేయడానికి సంసిద్ధత తెలిపినవి.

పాకిస్తాన్ అరేబియా సముద్రంలో ముఖ్యంగా మార్డీపులలో స్థావరాలు నెలకొల్పాలనుకొంటున్నట్లు తెలియ వచ్చింది. కొన్ని సంవత్సరాల క్రితం పదవీచ్యుతుడైన ఇండోనేసియా అధ్యక్షుడు సుకర్నో నికోబార్ దీవులపై కన్నువేశారు.

హిందూ మహాసముద్రం నుంచి బ్రిటిష్ నౌకాదళం ఉపసంహరణ దృష్ట్యా, చైనా—పాకిస్తాన్ నౌకాదళ సహకారం పెరగవచ్చు. తూర్పు పాకిస్తాన్‌లోని చిటగాంగ్‌లో రేవు సౌకర్యాలను చైనాలో ఆసక్తి చూపుతున్నది.

1965 వరకు భారత్‌లో వైదాన దళం, విమానదళం పటిష్ఠత పెంచ్ అధికంగా శ్రద్ధ చూపుతూ వచ్చారు. అయితే హిందూ మహాసముద్ర ప్రాంతంలో శీఘ్రంగా మారుతున్న బలా బలాల పరిస్థితుల దృష్ట్యా, భారత నౌకా దళం అవసరాలను తీర్చేందుకు పథకాలు ఇప్పుడు అధికారులు రూపొందించారు.

— — o:o— — —

అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబరు 13: ఢిల్లీనుండి సీల్దాకు బయలుదేరిన 14 డవున్ అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నేడు తెల్లవారుఝామున జఫి—కాన్పూర్‌ల మధ్య పట్టాలు తప్పిపోయింది. ఇంజను, 5 పెట్టెలు పట్టాలు తప్పాయి.

ప్రయాణికులలో ఎవరూ గాయపడలేదు.

నూతన స్నేహ వారధులు నిర్మాణం

దక్షిణ అమెరికా యాత్ర లక్ష్యాలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వివరణ

జార్జిటవున్, గియానా, అక్టోబర్ 13

నూతన సహకారావకాశాలను కనుగొనడానికి, నూతన స్నేహవారధులు నిర్మించడానికి తాము దక్షిణ అమెరికా దేశాలకు వచ్చామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న యిక్కడి అన్నారు.

గియానా, భారత్ వంటి దేశాలమధ్య వేలాది సాగరాలున్నప్పటికీ, వాటిమధ్య ప్రాచీన చారిత్రక సంబంధాలున్నవని, ఒకేరకమైన సమస్యలు, సవాళ్ళు ఎదుర్కొంటున్నవని ఆమె పేర్కొన్నారు.

ప్రజలందరి మధ్య శాంతి సౌహార్దాలు నెలకొనాలని కోరుతూ, శాస్త్రీయంగా, సాంకేతికంగా ఎంతో ప్రగతి సాధించినప్పటికీ ప్రపంచంలో యుద్ధాలు జరగడం, మానవాళి బాధలకు గురి కావడం జరుగుతున్నందులకు ఆమె విచారం వెలిబుచ్చారు.

జార్జిటవున్ స్వాగతోత్సవ సభ సందర్భంగా ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ, 52 కోట్ల మంది ప్రజలు గల భారత్‌లో నెమ్మి భాషలు, భాషలు, ప్రపంచంలోని అన్ని మతాలు కలవని ప్రధానిచెప్పారు. ఇంతటి వైవిధ్యంలోను ఐక్యత ఉండడంలోనే భారత్ శక్తి యిమిడి ఉన్నదని ఆమె పేర్కొన్నారు.

శాంతి సౌహార్దాల దృష్టిని ఏకం చేయడం ద్వారా, స్నేహవారధులు నెలకొల్పుకోవడానికి సమైక్యమై, భారత్‌లో చేసినట్లు కలసి పనిచేయాలని ఆమె అన్ని దేశాలను గట్టిగా కోరారు.

జార్జిటవున్ మెయరీ లార్డ్ లర్జిబార్డ్ కార్టింగ్టన్ ప్రధానికి స్వాగతమిస్తూ, ప్రముఖ నాయకురాలిగా, ప్రజాస్వామ్యమైన దేశానికి, రాజకీయపరమైన అయిన వ్యక్తి కుమార్తెగా మాత్రమే గాక ప్రముఖ వ్యక్తిగా కూడా ఆమెకు స్వాగతమిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ హోదాలైన అన్ని జాతుల ప్రముఖుల హర్షధ్వానాలు చేశారు.

నిన్న రాత్రి ఉత్తర జార్జిటవున్‌లో న్యాయక, పారిశ్రామిక ప్రదర్శన ఏర్పాటైన రెండవ ఎలిజబెత్ రాణి పార్కుకు శ్రీమతి గాంధి వెళ్ళారు. అప్పుడక్కడ వేలాది ప్రజలు ఆమెను సూడడం కోసం గుమిగూడారు.

(ఎజిల్, అట్జెంటినా, ఉరుగ్వే, చిలీ,

(మిగతా 6 వ పేజీలో)

జహనాబాద్ వద్ద పోలీసు కాల్పులు: 5 గురి మరణం

పాట్నా, అక్టోబరు 13: నిన్న గయజిల్లా తోడిజహనాబాద్‌కు 17 మైళ్ల దూరంలో పూన్‌పూన్ నదిపైన సూతాపూర్ గట్టున అధికారులు తెగగొట్టకుండా నిరోధించేందుకు వచ్చిన అల్లరి మూకపై పోలీసులు 34 రౌండ్లు కాల్పులు జరపగా అయిదుగురు మరణించారు. మరి ముగ్గురు గాయపడ్డారు.

పోలీసులు, అధికార బృందం వెంట వెళ్లిన జహనాబాద్ సబ్ డివిజనల్ ఆఫీసర్ నేడు యు. ఎస్. బి. కి రెబిజనల్‌చేస్తూ, ఈ గట్టుపై త్రెంచే కార్యక్రమంలో నిమగ్నులై వున్న వారిపై 800 మంది సాయుధులైన మూక దాడి జరగా ఒక డి. ఎస్. పి., సబ్ ఇన్‌స్పెక్టరు, ఇద్దరు పోలీసులు, పెద్దమంది కార్మికులు గాయ పడ్డారని చెప్పారు. సంఘర్షణలో ఒక పోలీస్ ఇన్‌స్పెక్టరు నేయి బల్లెంతో త్రెంచి వేయబడిందని ఆయన చెప్పారు.

తమ పొలాలకు సాగుకు నది నీరు కోరిన ఒక గ్రామవాసులు, ఇంటికుగాను నదిగట్టు త్రెంచేందుకు అధికారుల అనుమతి పొందారు. దీనికి ఇతర గ్రామాలవారు అభ్యంతరం తెలిపారు. అప్పుడు ఘర్షణ జరిగి, అధికారులు బాధ్యం చేసుకోవలసి వచ్చింది.

ఇంతవరకు అయిదుగురిని అరెస్టు చేశారు.

పెంగోలీలో పోలీసు కాల్పులు

బందోబస్తు: కర్ఫ్యూ విధింపు

బొంబాయి, అక్టోబర్ 13: ఇక్కడకు 150 మైళ్ల దూరం గల ప్రభాని జిల్లాకు చెందిన పెంగోలీలో పోలీసు స్టేషన్‌కు నిప్పు పెట్టి ప్రయాణించిన గుంపులపై పోలీసులు కాల్పులు జరుపగా ఒకవ్యక్తి మరణించాడు.

మరొకరికి తీవ్రంగా గాయాలైనాయి. గత సాయంకాలం నుండి యీ ప్రాంతాలకు కర్ఫ్యూ విధించారు. పరిస్థితి అదుపులో వుంది.

పెంగోలీలో పోలీసు కాల్పులు

బొంబాయి, అక్టోబర్ 13: ఇక్కడకు 150 మైళ్ల దూరం గల ప్రభాని జిల్లాకు చెందిన పెంగోలీలో పోలీసు స్టేషన్‌కు నిప్పు పెట్టి ప్రయాణించిన గుంపులపై పోలీసులు కాల్పులు జరుపగా ఒకవ్యక్తి మరణించాడు.

మరొకరికి తీవ్రంగా గాయాలైనాయి. గత సాయంకాలం నుండి యీ ప్రాంతాలకు కర్ఫ్యూ విధించారు. పరిస్థితి అదుపులో వుంది.

సేట్ బ్యాంకిచే 409 పరుగులు

హైదరాబాద్, అక్టోబర్ 13—ఇక్కడ క్రికెట్ బ్యాంకు జట్టును, జిల్లాజట్టుతో కలిసి జరుగుతున్న మొదటి మ్యాచ్‌లో ప్రత్యర్థి జట్టుపై మొదట బ్యాటింగ్ చేసి 409 పరుగులు చేసింది.

బొయినుపల్లి ప్రతినిధి,

భారత తంతి తపాలా శాఖ

ఈ క్రింద తెలిసిన విధముగా తపాలా కార్యాలయములలోనూ, టెలికమ్యూనికేషన్ విభాగములోనూ క్లెర్క్‌స్కేల్ గుమాస్తాలు, ఆర్. ఎం. ఎస్. సార్టర్లు, గుమాస్తాల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. స్త్రీలుకూడా అర్హులు.

జీతం స్కేలు :—రు.110—4—150—5—175—ఇబి—6—205—ఇబి—7—240 మరియు కేంద్రప్రభుత్వోద్యోగులకు అనుమతించబడు సాధారణ బత్తెములు.

విద్యార్హతలు —ఏదో విశ్వవిద్యాలయములోగాని ఒక యూనివర్సిటీ లేక బోర్డు నిర్వహించినమెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షను విషయజ్ఞానంతోనైనను ఉత్తీర్ణులై రాష్ట్రప్రభుత్వ గుమాస్తాల పేరుకు లేక కాలేజి కోర్సుకు అర్హత పొందియుండవలెను. హయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ స్కూల్ యొక్క 6వ ఫారము లేక 11వ తరగతిలో ఉత్తీర్ణులు అంగీకరించబడరు. నిర్దిష్ట పరీక్షను ఇంగ్లీషు సబ్జెక్టుగా లేకుండా ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఉద్యోగములో నియమించబడుట కర్హులు. కాని వారు గ్రేడులో శాశ్వతము చేయుటకు ముందుగా డిపార్టుమెంటు పరీక్షలు, నిబంధనలమేరకు ఇంగ్లీషులో జరుపబడు పరీక్షకు హాజరై ఉత్తీర్ణులు కావలెను.

వయసు—1—1—1968 నాటికి 18 సం.లు వచ్చిగాని, 23 సం.లు పూర్తియై కాని వుండరాదు. షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల అభ్యర్థులకు 5 సం.లు గరిష్ట వయోపరిమితి సడలించబడును. మాజీ సైనికులకు, వృత్తి కోల్పోయిన వర్తకారులకు, రిటైరైన కాబడిన కేంద్రప్రభుత్వోద్యోగులవంటి కొన్ని కేటగిరీల వారికికూడ గరిష్ట వయోపరిమితిలో కొంత సడలింపుగలదు.

దరఖాస్తు ఫారము, దాఖలు చేయు విధానము:—దరఖాస్తు ఫారము నమూనా అనుబంధము—I లో చూడవలెను.

పై నమూనా దరఖాస్తును పుల్‌స్కేప్ పేపరులో లిఖితపూర్వకముగాగాని లేక టైప్‌చేసికాని సక్రమంగా పూర్తిచేసి పోస్ట్‌మాస్టర్—జనరల్, ఆంధ్రసర్కిల్, హైదరాబాద్—1 వారికి పంపరిగాని లేక ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజీల్వారాగాని 28—10—1968 లోగా చేరునట్లు పంపవలెను. 28—10—68 తర్వాత చేరిన దరఖాస్తులు నిరాకరించబడును. ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజీల్వారా ఈ కార్యాలయమునకు నిర్ణీత తారీఖులోగా చేరిన దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడును.

దరఖాస్తు ఫారము దాఖలు చేయుటకు పూర్తి వివరములు దరఖాస్తు ఫారముతోపాటు ఇవ్వబడినవి. ఈ మాచవలు అభ్యర్థులు జాగ్రత్తగా చదువుకొనవలెను.

ఎన్నిక.—ఒక యూనివర్సిటీ లేక బోర్డు నిర్వహించిన మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షలో పొందిన సగటు శాతము మార్కులకు మరియు హెచ్చు విద్యార్హతలకు, స్పోర్ట్స్ అర్హతలకు యిచ్చే బోనస్ మార్కులు కలుపగా వచ్చే మొత్తం మార్కుల నాధారముగా ఎన్నిక చేయుదురు. ఎన్నిక గురించి అభ్యర్థులతో ఎట్టి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు. ఎన్నికైన అభ్యర్థులకుమాత్రము పత్రికలు తెలియజేయుదురు. వికలాంగులైన మాజీ సైనికులకు ఎంప్లాయ్‌మెంటు ఎక్చేంజీలు సిఫార్సు చేసిన వారిని మాత్రమే పరిశీలించెదరు.

లోగడ ఈ ఉద్యోగముల నియామకములో ఇతర కులములు, షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు, మాజీ సైనికుల అభ్యర్థులకు వచ్చిన కనీస శాతము మార్కులు క్రమంగా 70.7, 61.9, 64.9, 58.2.

ఖాళీల సంఖ్య—ఖాళీల సంఖ్య ప్రకటించడములేదు. షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు, మాజీ సైనిక అభ్యర్థులు వారి వారి వర్గములకు కేటాయించిన ఖాళీల మేరకు వారి ఎన్నిక జరుగుతుంది.

రిక్రూట్‌మెంట్ యూనిట్ల పేర్లు

పోస్టల్ :

(1) అనంతపూర్ డివిజన్
(2) చిత్తూరు డివిజన్
(3) కడప డివిజన్
(4) భీమవరం గోదావరి డివిజన్
(5) గుంటూరు డివిజన్
(6) హైదరాబాద్ డివిజన్
(7) కరీంనగర్ డివిజన్
(8) కృష్ణా డివిజన్
(9) కర్నూలు డివిజన్
(10) మహబూబ్‌నగర్ డివిజన్
(11) నెల్లూరు డివిజన్
(12) ఒంగోలు డివిజన్
(13) సికింద్రాబాద్ డివిజన్
(14) శ్రీకాకుళం డివిజన్
(15) విశాఖపట్నం డివిజన్
(16) వరంగల్ డివిజన్
(17) పశ్చిమగోదావరి డివిజన్

ఆర్. ఎం. ఎస్. :

(18) ఆర్. ఎం. ఎస్. 'ఎజి' డివిజన్
(19) ఆర్. ఎం. ఎస్. 'పి' డివిజన్
(20) ఆర్. ఎం. ఎస్. 'జడ్' డివిజన్

ఇంజనీరింగ్ :

(21) కర్నూలు డివిజన్
(22) విశాఖపట్నం డివిజన్
(23) రాజమండ్రి డివిజన్
(24) విజయవాడ డివిజన్
(25) గుంటూరు డివిజన్
(26) హైదరాబాద్ డివిజన్
(27) సర్కిల్ టెలిగ్రాఫ్ స్టోర్ డిపో, సికింద్రాబాద్.

టెలిగ్రాఫ్ ట్రాఫిక్ :

(28) హైదరాబాద్ టెలిగ్రాఫిక్ డివిజన్
(29) విజయవాడ టెలిగ్రాఫిక్ డివిజన్
(30) విశాఖపట్నం టెలిగ్రాఫిక్ డివిజన్
(31) ఇతర డి. టి. ఒ. లు.
(32) టెలి కమ్యూనికేషన్ అకౌంట్స్ గ్రూప్, సర్కిల్ ఆఫీస్, హైదరాబాద్

(డి. ఎస్. రాదండానీ)
పోస్ట్‌మాస్టర్ జనరల్,
ఆంధ్ర సర్కిల్.

APPENDIX—I

INDIAN POSTS & TELEGRAPHS DEPARTMENT

(Andhra Circle)

Application form for Recruitment to the cadre of P. O. Clerks, R. M. S. Sorters and Clerks, R. L. O. Clerks and Clerks in Tele Communication Wing of the Department

(IN THE SCALE OF RS. 110-240)

NOTE (i) To be filled in by the candidate's own hand writing and in English

(ii) All replies must be in words. If there are no particulars tobe filled in the word nil should be written. The words not applicable may be scored out.

(iii) Application complete in all respects should de submitted to the ostmaster General, Andhra Circle, Hyderabad 1, either direct or through the Employment Exchange so as to reach his office on or before the prescribed date.

IN BLOCK LETTERS (Score out words not Applicable)

1 Name in full — Sri / Srimathi / Kumari

2 Name of Father/Husband

3 Postal address in full

4 (a) Date of birth (In Christian era as recorded in the Matriculation or its equivalent examination certificate.
(b) Whether applying for reemployment under any age concession? } If so furnish proof
(c) Are you an ex service man.

5 Place of birth
(i) District
(ii) State or Territory

6 Married or single

7 (a) If married, have you more than one wife living (for males only)?
(b) If married, did you marry a person already having a wife living (for females only)?

8 Are you a member of Scheduled Caste or Scheduled Tribe. If so state
(a) Your Caste Tribe
(b) Your religion. (Furnish proof)

9. Give bellow the particulars of your educational qualifications, viz. Matriculation or equivalent examination and also higher examinations with proof.

Name of the examination.	Year of passing the examination	Subjects taken	Marks obtained in each subject and total Marks	Maximum Marks of each Subject	Percentage of aggregate marks	Name of University or Board
1	2	3	4	5	6	7

Information may be given in additional Sheet If Necessary.

10. (a) Give the names of the Divisions/Units for which you are applying (in order of preference if you are applying more than one Division / Unit. 1. 2. 3. 4.

(b) If not selected in any of the four Divisions Units in (a) above. Whether you would be prepared to serve in any other Division/Unit and if so whether in any arm of the service (viz. Postal/RMS/ Tele communication) or whether in a particular arm only.

11. Give particulars of games sports in which you took part or taken part in International events/National events / State Sportsevents/College/School/ events, etc., with proof

12. State if you have ever been debarred from Government employment, if so why?

13. Give bellow a list of copies of certificates or other documents accompanying the application.

1. 6.
2. 7.
3. 8.
4. 9
5. 10.

DECLARATION

(To be signed by candidate)

I, ... hereby declare that statements in the application are true to the best of my knowledge and belief and that in respect of the copies of certificates and documents sent with my application I possess the original certificates which will be produced when demanded. If any information furnished herein is found to be false or incorrect my selection if made, will be null and void without prejudice to such further action as the P. & T. Department may decide to take against me for furnishing false or incorrect information

I am a citizen of India by birth * and/or domicile * (Strike out the portion not applicable)

Note:— If you are not a citizen of India give details of your Nationality.

PLACE:

Signature of the candidate

DATE :

*Strike out portion not applicable

Recommendations of the head of the office in the case of a departmental candidate

PLACE :

Signature of the Head of the Office with designation.

అనుబంధము - II

అభ్యర్థులకు సూచనలు :

I అర్హత—1. కేంద్రప్రభుత్వ సర్వీసుకు లేదా ఉద్యోగమునకు అభ్యర్థి (ఎ) భారత పౌరుడుగానికి లేక (బి) సిక్కింపౌరుడుగానగాని (సి) నేపాల్ పౌరుడుగానగాని (డి) భూటాన్ పౌరుడుగానగాని వుండవలెను. లేదా (ఇ) 1962 జనవరి 1వ తేది ముందుగా టిబెట్ శరణార్థులుగా భారతదేశానికి శాశ్వతంగా పౌరుడుగా వుండేందుదకు గాను వచ్చియుండవలెను. లేక (ఎఫ్) భారత జాతీయుడై పాకిస్తాన్, బర్మా, సిలోన్, తూర్పు ఆఫ్రికా దేశములైన కెన్యా, ఉగాండా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా (లోగడ టాంగన్యికా, జాంజిబార్) నుంచి భారతదేశంలో శాశ్వత పౌరవత్వమునకు వలసవచ్చినవారుగా వుండవలెను.

గమనిక :— కేటగిరి (సి), (డి), (ఇ), (ఎఫ్)ం విషయంలో వారివద్దగా భారతప్రభుత్వంచే ఎలిజిబిలిటి సర్టిఫికేట్ జారీచేసి యుండవలెను.

2. (ఎ) ఒకరికంటే ఎక్కువభార్యలు జీవించియున్న పురుషఅభ్యర్థికాని, భార్య జీవించి యుండగనే కొన్ని పరిస్థితులలో వివాహము చేసుకొని, ఆ వివాహము భార్యజీవించి యుండగనే చెల్లని పక్షమున, సదరు అభ్యర్థులు అర్హులు కారు.

3. భార్య జీవించియుండగనే ఒక పురుషుని వివాహము చేసుకొన్న స్త్రీ, తన వివాహ సమయమున, తన భర్తయొక్క మరియొకభార్య వున్నట్లయితే సదరు అభ్యర్థినులు అర్హులు కారు.

గమనిక:—భారత ప్రభుత్వము ఈ నిబంధన విషయంలో సహేతుకమైన కారణముంటే మినహాయింపు యివ్వవచ్చును.

II దరఖాస్తుతోపాటు జతపరచి పంపవలసిన డాక్యుమెంట్లు

1. ఈ క్రింద వివరించిన డాక్యుమెంట్లు దరఖాస్తుకు జతపర్చి పంపవలెను. దరఖాస్తును సక్రమంగా పూర్తిచేయకున్నను, తప్పుగా పూర్తిచేసినను సరియైన సంతృప్తికరమైన కారణము లేకుండా అవసరమైన డాక్యుమెంట్లను జతపర్చకపోయినను, నిర్ణీత గడువు మించి దాఖలైనను, నిరాకరించడమగును నమియు, తదుపరి ఎటువంటి అభ్యర్థనలు పరిశీలించవలెనియు అభ్యర్థులకు హెచ్చరిక.

(ఎ) ఒక యూనివర్సిటీ లేక బోర్డుచే మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షకుజారీచేసిన సర్టిఫికేట్ యొక్క అటెస్టు చేసిన కాపీ, హెచ్చు విద్యార్హతలకు అటెస్టు చేసిన కాపీ.

(బి) మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్ష యొక్క సర్టిఫికేట్‌లో (ఎస్. ఎస్. ఎల్. సి. మొదటిపేజి, ట్రాన్సఫర్ సర్టిఫికేట్ వగైరా) పుట్టినతేది చేర్చుకయున్నట్లయితే, తగిన అటెస్టెడ్ డాక్యుమెంటు ఎత్తమును చేయించి జతపర్చవలెను.

(సి) యూనివర్సిటీ లేక బోర్డుచే మెట్రిక్యులేషన్ లేదా హెచ్చుపరీక్షలు (ఉత్తీర్ణులైనట్లయితే వాటిలో తాము పొందిన మార్కుల జాబితాయొక్క అటెస్టెడ్ కాపీ.

(డి) స్కూల్/కాలేజ్/ఇన్‌స్టిట్యూట్ ప్రధానాధికారిచే అభ్యర్థికి యివ్వబడిన కారెక్టర్ అండ్ కాండక్టు సర్టిఫికేట్ యొక్క అటెస్టెడ్ కాపీ ఈ క్రింది విధముగా వుండవలెను.

"Certified that Sri / Smt / Kumari ..... was a Bonafide student of this.....from ..... to ..... to the best of my knowledge and belief He / She bears a good moral character

Place: Signature of the head

Date: of the School / College / Institution.

(ఇ) స్పోర్ట్స్ అర్హతలు తెలిపే సర్టిఫికేట్లు అటెస్టెడ్ కాపీలు

(ఎఫ్) పూర్వము పనిచేసియున్నట్లయితే సదరు పై అధికారినుంచి అభ్యర్థి యొక్క సర్వీసును తెలియజేయు సర్టిఫికేట్, రిటైరైన కాబడిన ప్రభుత్వోద్యోగి అయితే, సదరు అభ్యర్థి ప్రభుత్వోద్యోగములో పునః ప్రవేశమునకు అర్హుడని తెలియజేయు సర్టిఫికేట్ యొక్క అటెస్టెడ్ కాపీ

III ఎన్నికైన అభ్యర్థుల జాబితా —

ఎన్నికైన అభ్యర్థుల జాబితాను పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయము, అన్ని డివిజనల్ కార్యాలయములు, ప్రధాన తపాల కార్యాలయములు ఆర్.ఎం.ఎస్. ఆఫీసులు, సర్కిల్‌లో టెలిగ్రాఫ్ ఆఫీసుల నోటీసు బోర్డులలో 1 నెలవరకు వుంచబడును.

IV శిక్షణ

ఎన్నికైన అభ్యర్థులు దీని శిక్షణ మూడు నెలలు పొందవలెను. అవుట్‌స్టేడ్ అభ్యర్థులకు నెలకు రు. 65/—వంతున స్టైపెండు ఇవ్వబడును.

V సెక్యూరిటి —ఎన్నికైన అభ్యర్థులు శిక్షణకు ముందుగా రు. 195/—ల సెక్యూరిటి, ఉద్యోగములో చేరుటకు ముందు రు. 400 లు సెక్యూరిటి ఇవ్వవలెను.

VI మెడికల్ సర్టిఫికేట్ — ఎన్నికైన అభ్యర్థి శిక్షణకు ముందు ప్రభుత్వ సివిలియన్ మెడికల్ ఆఫీసరు లేక సివిల్ సర్జన్ మెడికల్ ఆఫీసరు ఇన్‌చార్జినుంచి మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ దాఖలు చేయవలెను. స్త్రీల విషయంలో అర్హతగల లేడి మెడికల్ ప్రాక్టీషనరు ఇచ్చిన మెడికల్ సర్టిఫికేట్ అంగీకరించెదరు.

VII అపాయింట్‌మెంటు :— శాశ్వత ఎంపిక అయిన యెడల అవుట్ స్టేడ్ కాండిడేట్‌ను శిక్షణ ముగించిన పిమ్మట ఒక పంచవత్సరం ప్రొబేషన్‌లో నిలుపుదురు. ఉద్యోగమునకు ఎన్నికైన అభ్యర్థులు డిపార్టుమెంటు పరీక్షను 4 పంచవత్సరంలోగా 6 పర్యాయములకు మించకుండా ఉత్తీర్ణులైతే గ్రేడులో కన్ఫర్మేషన్ పొందుకు అర్హత పొందును.

వాయిదాల చెల్లింపుపై అమ్మివేయబడును
"ఎస్ కార్ట్ 68"
రు. 320 పెంగల ప్రత్యేక 3బ్యాండ్, ఆర్ పరికరము, పెద్ద మరియు ప్రకాశవంతమైన ఎనిమిదిమంది ప్రతి [illegible] నగరమునకు వెలుపలకు.
Japan Agencies (AP-M-10)
P. B. 1194, Delhi—6.

EDUCATIONAL
Account Test:-Andhra Pradesh-Questions/Answers; Summaries Are available for:- Subordinate Officers: Parts I, II; Executive Officers, P.W.D; Zilla Parishad Tests: Revenue Test Part I;And Criminal Judicial Tests (All Parts). Apply: Account Test Institute Madras-8.

ది తాండవ కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్, తుని

టెండరు నోటీసు

పాయకరావుపేట పంచదార ఫ్యాక్టరీకి ఈ దిగువ సూచించిన వంటచెరకు సప్లయి చేయుటకుగాను, తేది 25 10 68 సాయంత్రము 4 గంటల వరకు టెండరు దరఖాస్తులు కోరబడుచున్నవి.

క్ర.సం	సరకు వివరములు	పొడవు	మందము
1.	సర్వీకర్ర (Casuar na Wood)	3'	6" నుండి 4"
2.	అడవికర్ర (Jungle Wood)	3'	9" నుండి 6"
3.	మడకర్ర (Mada Wood)	3'	6" నుండి 4"

కావలసిన మొత్తము:— 1500 టన్నులు.

షరతులు :

1. టెండరు పై జాతి కర్రలు ఫ్యాక్టరీ వద్ద దొరికి కూపు లేక గోడవుసు వద్ద దొరికే పేరు, పేరుగా ధర ఉదహరించునూ, కూపు లేక గోడవుసు ఫ్యాక్టరీ నుండిగల దూరము కూడా తెలియపర్చవలెను.

2. టెండరు దరఖాస్తులు సీలువేసిన కవర్లలో తేది25—10—68 సాయంత్రము 4—00 గంటల వరకు ఫ్యాక్టరీ ఆఫీసులో ఆఫీసరు—ఇన్‌చార్జి వారిచే తీసుకొనబడును.

3. అర్హులు అయిన టెండరు దరఖాస్తుదారు అర్హులు అయిన తేదీనుండి ఖాయపడిన టెండరు మొత్తము ఫ్యాక్టరీవారు కోరిన విధముగా సప్లయి చేయవలెను.

4. టెండరుదరఖాస్తుతో రు2000/—(రెండువేలు) టెండరుడిపాజిట్టు కట్టవలెను. డిపాజిట్టు ఫ్యాక్టరీ ఆఫీసులో డబ్బు రూపముగా గాని, ఫ్యాక్టరీ పేరు మీద స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా తుని మీద డ్రాఫ్టుగాగాని కట్టవలయును.

5. పై ఉదహరించిన కొలతలు ప్రకారములేని కర్ర నిరాకరించుటకు అధికారముంటుకొనడమైనది.

6. ఖాయపడిన టెండరు దరఖాస్తుదారు, కర్ర ఫ్యాక్టరీవద్ద తూకమునకు అప్పజెప్పి ఫ్యాక్టరీ ఆవరణలో చూపిన స్థలమువద్ద 100 టన్నులకొక లాటు చొప్పున కట్టవలయును.

7. ఏ కారణము చేతనైనా ఖాయపడిన టెండరు దరఖాస్తుదారు, ఖాయపడిన టెండరు మొత్తము ఫ్యాక్టరీవారు కోరిన విధముగా సప్లయి చేయలేక పోయినయెడల ఫ్యాక్టరీ వారిచే కర్రవేరు విధముగా తీసుకొనబడి దానికిగాను కలుగు నష్టము టెండరు దారు వద్ద వసూలు చేయబడును.

8. ప్రతి 100టన్నుల సప్లయి పూర్తిఅయిన పిదప 5శాతము డబ్బు "కాషనుమని" (Caution Money) క్రింద మినహాయించి మిగిలిన డబ్బు యివ్వబడును. ఈ వాపసు మని కర్రతోలుటపూర్తి అయిన పిదప వాపసు చేయబడును.

9. తక్కువ టెండరు ఖాయపర్చుటకుగాని, నిరాకరించుటకుగాని ఆఫీసరు—ఇన్‌చార్జి వారికి సంపూర్ణ అధికారము గలదు.

పాయకరావుపేట, తేది4—10—68. } అఫీసరు - ఇన్‌చార్జి.

(జి) దరఖాస్తులో 4 ఏ కాలం(బి) ప్రకారము వయో పరిమితిలో సడలింపుగల అభ్యర్థులు తగిన ఋజువు పత్రముల యొక్క అటెస్టెడ్ కాపీ

(హెచ్) షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల అభ్యర్థులు ఈ క్రింద తెలిపిన ఫారములో, ఈ క్రింద వివరించిన అధికారులనుంచి సర్టిఫికేట్ పొంది, అటెస్టెడ్ కాపీని జత పర్చవలెను.

FORM OF CERTIFICATE

This is to certify that *Shri / Smt / Kumari ...*Son / wife / Daughter ... of ... *Village / Town ... in District / * Division... of State / Union Territory ... belongs to the ... Caste * / Tribe which is recognised as a Scheduled Caste and Scheduled Tribes * (Lists) odification order 1956.

* The constitution (Jammu and Kashmir) Scheduled Castes order, 1956
* The constitution (Andaman and Nicobar Islands Scheduled Tribes order, 1959.
* The constitution (Dadra, Nagar Haveli) Scheduled Castes order, 1962.
* Toe constitution (Dadra, and Nagar Haveli) Scheduled Trides order, 1962

Shri / Smt / Kumari ... and/or his / her * Family ordinarly reside (S) in the Village / Town * ... of District / Division* of the State / union Territory * of ...

Place Signature.....
Date Designation.....
/ With Seal of officer

* అనవసరమైన పదములు కొట్టివేయవలెను.

గమనిక: ఇచ్చట "సాధారణ నివాసములు" అనుపదమునకు 1960 రిజర్వేషన్ ఆఫ్ సీట్స్ ఆక్టు 20వ సెక్షనులో ఇచ్చిన అర్థమునకు సమానము.

కులము సర్టిఫికేట్లు జారీచేయగలిగిన అధికార్లు :

(ఎ) జిల్లా మేజిస్ట్రేట్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ / కలెక్టరు / డిప్యూటీకమిషనర్ అడిషనల్ డిప్యూటీ కమిషనరు / డిప్యూటీ కలెక్టరు / సిటీ మేజిస్ట్రేటు / సెకండ్ తరగతి స్టైపెండరీ మేజిస్ట్రేటు *(సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు/తాలూకా మాజిస్ట్రేటు/ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు / అదనపు అసిస్టెంట్ కమిషనర్

* మొదటి తరగతి స్టైపెండరీ మేజిస్ట్రేటు హోదాకు తక్కువ గాకుండా)

(బి) చీఫ్ ప్రెసిడెన్సి మేజిస్ట్రేటు / అదనపు చీఫ్ ప్రెసిడెన్సి మేజిస్ట్రేట్ / ప్రెసిడెన్సి మేజిస్ట్రేట్.

(సి) రెవెన్యూ ఆఫీసరు, తహసీల్‌దార్ హోదాకు తక్కువగాకుండ.

(డి) అభ్యర్థి లేక కుటుంబం సాధారణంగా నివసిస్తున్న ప్రాంతము యొక్క సబ్ డివిజనల్ ఆఫీసరు

(ఇ) అడ్మినిస్ట్రేటర్ / సెక్రటరి టు అడ్మినిస్ట్రేటర్ (లక్షద్వీప్, మినికాయ్, అమిన్‌దీవులు)

గమనిక —కాపిలు అటెస్టేషన్ స్టైపెండరీమేజిస్ట్రేట్‌చేగాని లేక గజిటెడ్ ఆఫీసరు చేగాని లేక తంతి తపాల శాఖలోని లోయర్ సెలక్షన్ గ్రేడుగల ఆఫీసర్చేగాని చేయించి ఆఫీసు ముద్ర వేయించవలెను. దరఖాస్తుతోపాటు ఒరిజినల్స్ పంపరాదు. వాటి అడిగినప్పుడు దాఖలు చేయవలెను. దరఖాస్తుతో ఒరిజినల్ సర్టిఫికేట్లు పంపినట్లయితే వాటికి సంబంధించి కష్టము జరిగినచో డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

III ఎన్నికైన అభ్యర్థుల జాబితా —

ఎన్నికైన అభ్యర్థుల జాబితాను పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయము, అన్ని డివిజనల్ కార్యాలయములు, ప్రధాన తపాల కార్యాలయములు ఆర్.ఎం.ఎస్. ఆఫీసులు, సర్కిల్‌లో టెలిగ్రాఫ్ ఆఫీసుల నోటీసు బోర్డులలో 1 నెలవరకు వుంచబడును.

IV శిక్షణ

ఎన్నికైన అభ్యర్థులు దీని శిక్షణ మూడు నెలలు పొందవలెను. అవుట్‌స్టేడ్ అభ్యర్థులకు నెలకు రు. 65/—వంతున స్టైపెండు ఇవ్వబడును.

V సెక్యూరిటి —ఎన్నికైన అభ్యర్థులు శిక్షణకు ముందుగా రు. 195/—ల సెక్యూరిటి, ఉద్యోగములో చేరుటకు ముందు రు. 400 లు సెక్యూరిటి ఇవ్వవలెను.

VI మెడికల్ సర్టిఫికేట్ — ఎన్నికైన అభ్యర్థి శిక్షణకు ముందు ప్రభుత్వ సివిలియన్ మెడికల్ ఆఫీసరు లేక సివిల్ సర్జన్ మెడికల్ ఆఫీసరు ఇన్‌చార్జినుంచి మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ దాఖలు చేయవలెను. స్త్రీల విషయంలో అర్హతగల లేడి మెడికల్ ప్రాక్టీషనరు ఇచ్చిన మెడికల్ సర్టిఫికేట్ అంగీకరించెదరు.

VII అపాయింట్‌మెంటు :— శాశ్వత ఎంపిక అయిన యెడల అవుట్ స్టేడ్ కాండిడేట్‌ను శిక్షణ ముగించిన పిమ్మట ఒక పంచవత్సరం ప్రొబేషన్ లో నిలుపుదురు. ఉద్యోగమునకు ఎన్నికైన అభ్యర్థులు డిపార్టుమెంటు పరీక్షను 4 పంచవత్సరంలోగా 6 పర్యాయములకు మించకుండా ఉత్తీర్ణులైతే గ్రేడులో కన్ఫర్మేషన్ పొందుకు అర్హత పొందును.

దక్షిణ మధ్య రైల్వే

ఈ క్రింద వివరించిన పనికి సీల్డ్ పబ్లిక్ టెండర్లు ఈ క్రింది సంకేతపు దారునిని 30 10 68 తేది సా 3 గంటల వరకు స్వీకరించబడును.

పనివివరము — పటాన్—టోండ్ల మధ్య పోర్టు మూరమ్, స్టాన్‌బల్లాస్టు సరఫరా చేసి కుప్పలు పేర్చుట.

సుమారు పని విలువ : రు. 148,250—00
డిపాజిట్ చేయవలసిన ధరావత్తు : రు. 3706—00

టెండరు నిర్ణీత ఫారములలో దాఖలు చేయవలెను. ఈ ఫారములు ఖరీదు రు 10—00లు ఈ రైల్వేలోని స్టేషన్ మాస్టరు వద్ద లేక డివిజనల్ పే మాస్టరు వద్ద చెల్లించి పొందిన రశీదును దాఖలుపర్చి పోస్టు ద్వారా 24—10—68 వరకును, స్వయముగా 28—10—68 తేది వరకును ఈ క్రింది సంకేతపు దారునుంచి టెండరు ఫారములు పొందవచ్చును.

డివిజనల్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్
విజయవాడ—టోండ్ డబ్లింగ్, పనా.

PUB 151/68

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ — ప్రొజెక్టు వింగ్
నాగార్జున సాగర్ కెనాల్స్ సర్కిల్,
తేకులపల్లి : : ఖమ్మం పోస్టు

టెండరు నోటీసు నెం. 11/68-69

ఈ క్రింద తెలిపిన పనులు 15—11—1968 సా. 3 గంటల వరకు సీల్డు టెండర్లు యీ క్రింది సంకేతము దారునినే అందుకొనబడి, అదే దినము సా 4 గంటలకు సదరు టెండర్లు తెరువబడును.

పనుల నెం.	పనిపేరు	కంట్రాక్టు పారం	ధరావత్తు డబ్బు	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి కావలసిన కాలం
			రు.	రు.	
1.	తేకులపల్లి ఎస్.ఎస్. కెనాల్సు బ్రాంచి వద్ద 'ఎ' బ్రాంచు జంట నివాస విభాగములు (12 నెంబర్లు) గల 6 బ్లాకులు నిర్మించుట.	ఫా 2	1,500	25	6 నెలలు
2.	తేకులపల్లి ఎస్.ఎస్. కెనాల్సు బ్రాంచి వద్ద 'బి' బ్రాంచు జంటనివాస విభాగములు (20 నెంబర్లు) గల 10 బ్లాకులు నిర్మించుట.	ఫా 2	2,000	25	6 నెలలు
3.	తేకులపల్లి ఎస్. ఎస్. కెనాల్సు బ్రాంచి వద్ద ఎస్ఇ బ్రాంచ్—1; ఇ బ్రాంచు 1, ఏ బ్రాంచు—2, మరియు 4 'ఎ' బ్రాంచు ఖాయపు నివాస గృహములు నిర్మించుట.	ఫా 2	3,125	25	6 నెలలు
4.	తేకులపల్లి ఎస్. ఎస్. కెనాల్సు బ్రాంచి వద్ద 14 'బి' బ్రాంచు, మరియు 8 'డి' బ్రాంచు ఖాయపు నివాస గృహములు నిర్మించుట.	ఫా 2	2,425	25	6 నెలలు
5.	మైలు 42—5—330 నుండి మైలు 43—5—330 వరకు 21 వ మెయిన్ బ్రాంచి కాలువకు బాట్సు కటింగు మట్టి తవ్వకపు పనులు చేయుట (కప్పులబంధర క్లస్ కట్)	ఫా 2	1,840	25	ఒక్క యేడాది
6.	మైలు 90నుండి మైలు91వరకు ఎస్. ఎస్. ఎడమ గట్టు మెయిన్ కెనాల్ మట్టి తవ్వకపు పనులు.	ఎల్.ఎస్	17,400	50	రెండు యేండ్లు
7	మైలు 93/0 నుండి 94/0 మైలు వరకు నాగార్జున సాగర్ యెడమ గట్టు మెయిన్ కెనాల్ మట్టి తవ్వకపుపనులు.	ఎల్.ఎస్	12,500	50	రెండు యేండ్లు
8.	మైలు 94/0 నుండి 95/0 మైలు వరకు ఎస్. ఎస్. ఎడమ గట్టు మెయిన్ కెనాల్ మట్టి తవ్వకపు పనులు.	ఎల్.ఎస్	12,800	50	రెండు యేండ్లు
9.	మైలు 2/0+275 నుండి 4/0+275 మైలు వరకు మధిర బ్రాంచి కాలువ మట్టి తవ్వకపు పనులు.	ఎల్.ఎస్	8,000	50	1½ యేడాది
10	మైలు 4/0+275 నుండి మైలు 6/0+307 వరకు మధిర బ్రాంచి కాలువ మట్టి తవ్వకపు పనులు.	ఎల్.ఎస్	6,200	50	1½ యేడాది
11	మైలు 6/0+307 నుండి మైలు9/0+307వరకు మధిర బ్రాంచి కాలువ మట్టి తవ్వకపు పనులు.	ఎల్.ఎస్	9,000	50	1½ యేడాది
12.	మైలు 9/0+307 నుండి మైలు 12—0—407 వరకు మధిర బ్రాంచి కాలువ మట్టి తవ్వకపు పనులు.	ఎల్.ఎస్	9,500	50	1½ యేడాది
13.	మైలు 12/0+407 నుండి 15/0+627 వరకు మధిర బ్రాంచి కాలువ మట్టి తవ్వకపు పనులు.	ఎల్.ఎస్	7,500	50	1½ యేడాది

టెండరు డాకుమెంట్లు ఖరీదును పే & అకౌంట్సు ఆఫీసరు, ఎస్. ఎస్ ప్రాజెక్టు, మిరియాల గూడ, వారికి చెల్లింపు బడునట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో జేనిపుండి యైనను లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచిలనుంచి గాని తీసిన డ్రాఫ్ట్ జతపర్చిన, టెండరు డాకుమెంట్లు సప్లయికై పంపు దరఖాస్తులు 25—10—68 తేది వరకు అందుకొనబడును. టెండరుడాకుమెంట్ల ఖరీదు జతపర్చి పంపని దరఖాస్తులు లేక 25—10—1968 తేదికి దరిమిలా అందుకొనబడిన దరఖాస్తులు నిరాకరింపబడవచ్చును. టెండరు డాకుమెంట్లు తేది 1—11—68న లేక అటు తరువాత పనిదినములందు యేవాడైనను ఆఫీసు పనివేళలలో సప్లయికి లభింపగలవు. ఈ టెండరు డాకుమెంట్లను స్వయముగా పొందవచ్చును లేక సరియైన అధికారంపొందిన ఏజెంట్ల ద్వారాగాని పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు దరఖాస్తుదార్లు స్వస్థముగా తమ దరఖాస్తునందు కోరియున్న యెడలనే గాని పంపబడవు. అట్లు కోరిన వారు టెండరు డాకుమెంట్ల ఖరీదుతోపాటు అదనముగా రు 5 (అయిదు రూపాయలు మాత్రము) పంపవలెను. టెండరు డాకుమెంట్ల రవాణాలో రాగల నష్టము లే ఆ సమయము ది సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎస్. ఎస్. కెనాల్స్ సర్కిల్, తేకులపల్లి వారు యెట్టి బాధ్యత వహించరు.

(2) పరిస్థితిలోగాని టెండరు డాకుమెంట్ల ఖరీదు తిరుగు జమ

అభివృద్ధి పథకాలు కొనసాగింపు

శ్రీ మొరార్జీ వ్రజం

అహమ్మదాబాద్, అక్టోబర్ 13: విదేశ సహాయం అవసరాలు ఏర్పడుతున్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు పునరుద్ఘాటించారు.

నేటి ఉదయం శ్రీ మొరార్జీ ఇక్కడకు వచ్చారు. ఆరు రోజులు ఆయన ఇక్కడ వుంటారు.

పశ్చిమ దేశాలనుంచి లభించే సహాయం విషయంలో అనిశ్చిత పరిస్థితి దృష్ట్యా రష్యా సమ్మతి లభిస్తే సహాయాన్ని భారత్ కోరుతుందా? అని పత్రికా విలేకరులు శ్రీ మొరార్జీని ప్రశ్నించారు.

శ్రీ దేశాయ్ బదులు చెబుతూ, పశ్చిమ రాష్ట్రాలు భారత్‌కు యిచ్చే సహాయాన్ని పూర్తిగా రష్యా, తూర్పు యూరోపియన్ దేశాలు అందజేయగలవా? అన్న విషయం తనకు సందేహంగా వున్నదన్నారు.

పంటలు బాగా రాని పరిస్థితి, దేశవ్యాపితమైన కొరత పరిస్థితులు కలదనను గురించి అయన ప్రస్తావిస్తూ, జాతి లోగడ యింత ఇతకంటే గడ్డు పరిస్థితులను అనుభవించిందన్నారు.

అంతకుముందు శ్రీ దేశాయ్‌కి విమానాశ్రయంవద్ద ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, ఆయన మంత్రివర్గ సహచరులు, గుజరాత్ పీ.సి.సి. అధ్యక్షుడు వజుభాయ్‌షా, ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులు స్వాగతం చెప్పారు.

—:o:—

రాష్ట్ర పంచాయతీ ఎన్నికల బాయ్‌కాట్

ఉగ్రవాదుల నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 13: ఆంధ్రప్రదేశ్‌లో జరిగే పంచాయితీ ఎన్నికలను అతివాద కమ్యూనిస్టు పార్టీ నుంచి టి. నాగిరెడ్డి ఆధ్వర్యాన వీరిపోయిన ఉగ్రవాదులు బహిష్కరించాలని తీర్మానించారు.

ఇటీవలనే యీ ఉగ్రవాద మార్క్సిస్టు పార్టీ వారి సమన్వయ సంఘం యిక్కడ సమావేశమై పంచాయితీలు, పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు యివన్నీ కూడా పెద్ద పెద్ద భూస్వాముల చేతుల్లో వారు తమతమ ఆధిపత్యాన్ని, అధికారాన్ని పెంపొందించుకునేందుకు ఉపయోగపడే సాధనాలు మాత్రమేనని నిశితంగా విమర్శించారు.

ఆమితిక్ పార్టీలన అధికారులతో కలసి గ్రామాలను లూటీ చేసుకుని పంచుకొనడమే యీ పంచాయితీలు చేస్తున్నవని అని కమ్యూనిస్టుల ఆధ్వర్యాన ఏర్పాటైన పరిశీలించిన ఒక కమిటీ పరిశీలించడం వల్ల తెలిసింది. కనుక అన్ని గ్రామాలలోను విప్లవవర్గ పోరాటాన్ని విస్తృతం చేయాలని శ్రీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. (యు. ఎన్. ఐ.)



నాల్గవ అఖిలభారత వేద సమ్మేళనానికి విచ్చేసిన తాయిలాండ్ రాజగురువు శ్రీ జగద్గురు కామకోటి పీఠాధిష్ఠానులకు అక్కడనుండి తెచ్చిన బహుమతులు బహూకరిస్తున్న దృశ్యం

కామన్వెల్త్ అంతగా ప్రయోజనకరంగాలేదు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ట్రినిడాడ్, అక్టోబరు 13—

పలు రావడాన్ని తగ్గించేస్తూ ఇటీవలి యిటీవల చేసిన చట్టంవల్ల కామన్వెల్త్‌లో భారత్ ఉనికి భారతీయ శాసన సభల్లో తీవ్ర ప్రతికూల్యం వ్యక్తమైందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడ అన్నారు.

కామన్వెల్త్ భవితవ్యం, బ్రిటన్ చర్యపై ఆధారపడి ఉన్నదని ఆమె నిన్న గయానా పయలుదేరే ముందు పత్రికా విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

కామన్వెల్త్ తన సభ్య దేశాలకు సహాయం చేస్తున్నదా అన్నదే నిజమైన ప్రశ్న అని తమ అన్నారు. కామన్వెల్త్ వల్ల కంటికి కనిపించే ఫలితాలేమీ కలగలేదని, అయితే సభ్యదేశాలు ఒకదాన్నొకటి కలుసుకొనడానికి అవకాశం కలుగజేస్తున్నదని ఆమె పేర్కొన్నారు.

తాను లాటిన్ అమెరికా దేశాల పర్యటన ఈ దేశాలకు, భారత్‌కు మధ్య వాణిజ్యాభివృద్ధికి ప్రథమ సోపానం కాగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

కామన్వెల్త్ ప్రధానుల సభవల్ల ఏ నాడూ అర్థవంతమైన ఫలితం కలగలేదని తాము భావిస్తున్నామని శ్రీమతి గాంధి అన్నారు.

కామన్వెల్త్‌వల్ల పొందగల ప్రయోజనాలున్నాయని సభ్యదేశాలు భావించడంపై దాని భవితవ్యం ఆధారపడి ఉంటుందని ఆమె వివరించారు.

ట్రినిడాడ్, టొబాగో ప్రధాని డాక్టర్ ఎరిక్ విలియమ్స్‌తో తాము మొన్న జరిపిన సంభాషణలు యిష్టాగోష్ఠి చర్చలని శ్రీమతి గాంధి అన్నారు. ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన అంశాలను గురించి తాము చర్చించామన్నారు.

రొడీషియా సమస్య, ప్రస్తుతం శ్రీ స్మిత్, శ్రీ విల్సన్ జరుపుతున్న చర్చల చర్యపై సానం గురించిన ప్రశ్నలకు జవాబిస్తూ, సమస్యను ప్రస్తుతం ఎదుర్కొంటున్న పద్ధతివల్ల పరిష్కారం కుదరగలదని తమకి అనిపించడం లేదని ఆమె చెప్పారు.

భారత ప్రభుత్వం అభిప్రాయాలలో మార్పేమీ రాలేదని ఆమె అన్నారు.

భారత్‌లో జనాభా పరిస్థితిని గురించి మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుతం అమల్ అవుతున్న కుటుంబ నియంత్రణ కార్యక్రమం వల్ల జనన రేటును తగ్గించ గలమని ఆశిస్తున్నామని ఆమె చెప్పారు.

క్వీన్స్ పార్కులో గతరాత్రి తమ గౌరవార్థం ఏర్పాటైన ప్రదర్శన తమకెంతో హర్షం కలుగ జేసిందని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి, గవర్నర్ జనరల్ సర్ సోనీ రామ్‌కీలోన్, ఆయన భార్య, ప్రధాని డాక్టర్ విలియమ్స్‌లకు బహుమతులిచ్చి, వారి వద్దనుంచి కానుకలు స్వీకరించారు.

845 క్వింటాళ్ల ధాన్యాల స్వాధీనం

నిఘా విభాగంచే

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13: గతబుధవారం గురువారంచిక్కుతునిజామాబాద్‌లోనిర్వహించినదాడులో 85 వేల రూపాయల విలువగల 845 క్వింటాళ్ల ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకున్నట్లు నిఘా విభాగం ప్రధానాధికారి శ్రీ జి. గురువారావు చెప్పారు.

చిత్తూరు జిల్లాలోని చి. కొత్త కోటలో టోకు, చిల్లర వర్తకులు దుకాణాలపై దాడిచేసి 55 వేల రూపాయల విలువగల 615 క్వింటాళ్ల ఆహార ధాన్యాలు స్వాధీనం చేసుకున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లిలో చౌకదుకాణంపై దాడిచేసి, నారంలోజల నిల్వలు లభిస్తున్నట్టు చూపనందుకు 226 క్వింటాళ్ల ఆహార ధాన్యాలు, ఆరు క్వింటాళ్ల చక్కెర స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో 13 మందిని అరెస్టు చేశారు.

నల్గొండలోబ్లాక్‌మార్కెటింగ్‌చేసినందుకు ఒక వ్యక్తికి 100 రూపాయల జరిమానా విధించారు.

ఫరాక్కాబ్యారేజీపై భారత్ పాకిస్తాన్ కార్యదర్శుల చర్చలు

భారత్ సూచన పాక్ సమ్మతి

కరాచి, అక్టోబర్ 13:

భారత్ ఫరాక్కా బ్యారేజీ వ్యవహారంగా చేసిన సూచన ప్రకారం, కార్యదర్శులస్థాయిలో చర్చలు నెరపడానికి పాకిస్తాన్ తన అంగీకారాన్ని సూచించింది.

పాకిస్తాన్ నీటిపారుదల మంత్రి ఆజ్మాలాలి దౌధరి విలేకరులతో మాట్లాడుతూ, ఈ సూచన సంతృప్తికరమైనదేనని అన్నారు. లోగడ కేవలం నిపుణులస్థాయిలో మాత్రమే చర్చలు అంటూపడేవే అంటున్న భారత్ తన పాతవిధానాన్నివదులుకున్నది అనడానికి ఇదే నిదర్శనమని పాకిస్తాన్‌మంత్రి అన్నారు. ఈ కార్యదర్శిస్థాయి చర్చలు మంత్రి స్థాయి చర్చలకు దారి తీయవచ్చును అని భావిస్తున్నామని కూడా శ్రీ ఆజ్మాలాలీ అన్నారు.

ప్రత్యేక తెలంగాణా నినాదం

పట్టు నాయకుల హెచ్చరిక

1 వ పేజీ తరువాయి

వీర్లు తమకువున్న శబ్దందులను పరిష్కరించుకోవటానికి ఒక సంస్థాన్ని నియమించుకుంటే వారు ప్రభుత్వ ప్రతినిధులతో కూర్చుని పరిష్కార మార్గాలను తేల్చగలరని మంత్రి సూచించారు.

ప్రత్యేక తెలంగాణా కావాలని ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి ముందు పోరాడిన వారిలో తాము కూడా ఒకరమని అయితే ఆంధ్రప్రదేశ్ యేర్పడి తరువాత విభజనవాదం చేయటానికి వీలు లేదని పార్లమెంటు సభ్యుడు శ్రీ అక్బర్ ఆలీఖాన్ చెప్పారు.

"తెలంగాణా ప్రజలకు కొంత అన్యాయం జరుగుతున్నమాట నిజమే. ప్రజలకు న్యాయం చేకూర్చలేని ప్రభుత్వం ఏదీ నిలబడలేదు" అని శ్రీ అక్బర్‌ఆలీఖాన్ అన్నారు. తెలంగాణా ఉద్యోగులందరి సమస్యలను పరిష్కరించటానికి ఉన్నతస్థాయిలో ఒక సంస్థాన్ని నియమించడం అవసరమని ఆయన ప్రభుత్వానికి సూచించారు. "ఇదొక కుటుంబ సమస్య. సమస్యను బంధు వాతావరణంలోనే తీర్చుకోవాలి. ఈ విషయంపైన హైదరాబాద్ ఉద్యోగులు బాధ్యతారహితంగా మాట్లాడరని అపశ్యాలు రానివ్వకండి" అనికూడా ఆయన అన్నారు.

తెలంగాణా విషయంలో సంపూర్ణమైన న్యాయం జరుగుతున్నవాటంలో శ్రీ పేర్కొంటే అంగీకరిస్తూ ప్రభుత్వం ఈ విషయంపైన ప్రత్యేక శ్రద్ధ చూపడం సమంజసమని అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ చొక్కారావు ప్రభుత్వ ఉద్యోగులలో ప్రాంతీయవాదం పెరుగుతున్నదనడానికి ఆయా శాఖల అధికారులే కారణమని తాము భావిస్తున్నామన్నారు. ఇంజనీర్ల పేథావుల వర్గానికి చెందినవారైయుండి రాజకీయ సంబంధమైన విషయాలలో జోక్యం చేసుకోవటం తగదని శ్రీ చొక్కారావు చెప్పారు.

అయితే తెంగాణా సమస్యల పరిష్కారం ఇంతవరకు కాకపోవటానికి బాధ్యత తమదేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు తెంగాణా అదాయం తెంగాణాపైనే ఖర్చు చేయాలని, తెంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగులలో తెంగాణావారినే నియమించాలని కొన్ని కొన్ని రక్షణలు కల్పించబడినవని అన్నారు. అవి ఇంతవరకు సక్రమంగా అమలు జరుగకపోవటం విచారకరమని శ్రీ చొక్కారావు చెప్పారు. పన్నెండు సంవత్సరాల తరువాత కూడా ఈ ప్రభుత్వ శాఖలో సీనియారిటీకి సంబంధించిన సమగ్ర జాబితా తయారుకాకపోవటంవల్ల ఆయన విస్మయమును వ్యక్తపరిచారు. ఈ జాబితాను గూర్చి తాము ముఖ్యమంత్రి అధికారులతో చర్చలు జరుపుతున్నామని ఒక మాసం కాలంలో జాబితా తయారవుతుందనే ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ నారం కృష్ణారావు స్వాగతం చెబుతూ వివిధ పథకాలు సక్రమంగా సమరవంతంగా అమలుగావాలంటే అందుకు అవసమైన పరిశోధన డిజైన్లు మొదలైనవాటిపైన శ్రద్ధ చూపటానికి ప్రాజెక్టుల నిర్మాణ సంస్థను బలపరిచి సెలక్షన్ శక్తి, మేధస్సు సామర్థ్యం గలిగిన వ్యక్తులను నియమించాలని వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలనీ భావించారు. సరియైన పద్ధతిలో జరిగేటటువంటి కార్యక్రమంవల్ల ఇంజనీర్లు నిరుద్యోగులుగా తిరగవలసిన అవసరం ఏర్పడదని చెప్పారు.

ఈ రోజున పదివేలమంది ఇంజనీర్లు నిరుద్యోగంలో బాధపడుతుండడానికి ప్రభుత్వం ఇంతవరకు ఈ రంగంపైన సరియైన శ్రద్ధ చూపక పోవటమే కారణమని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాలలో ఎన్నో బృహత్తర ప్రాజెక్టులు నిర్మాణమై ఎంతో అభివృద్ధి జరుగుతున్నా నేటివరకు ఆంధ్ర తెలంగాణా సర్వీసులను ఏకీకరించలేకపోవటం విచారకరమన్నారు. రోడ్లు, భవనాల శాఖ, సంచాయతీరాజ్య ప్రజారోగ్య శాఖలను విలీనీకరించి ఒకే శాఖను ఏర్పరచాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నట్లుగా వింటున్నామనీ ఈ చర్య ఉత్తమమైంది కాదనీ శ్రీ కృష్ణారావు అన్నారు.

ఇంజనీర్ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. రంగారెడ్డి వందనసమర్పణ చేశారు.

రాష్ట్రంలో ఆహారోత్పత్తితగ్గుదల

శ్రీ తమ్మారెడ్డి వివరణ

బెంగుళూరు, అక్టోబర్ 13: సామాన్యంగా 8 నుంచి 10 లక్షల టన్నుల దాకా మిగులు ఆహారధాన్యాలు కలిగి ఉండే ఆంధ్రప్రదేశ్‌కు ఈసారి ఖరీఫ్‌పంట కాలంలో 15 లక్షల టన్నుల దాకా కొరత ఏర్పడిందని, దామాషాను బట్టి తగ్గుదల 23 నుంచి 25 లక్షల టన్నులదాకా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి శ్రీ పి. తమ్మారెడ్డి ఇక్కడ చెప్పారు.

అందువల్ల ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఏమీ సహాయం చేయలేకపోవచ్చునని ఆయన అన్నారు.

దిగుమతులకు ప్రత్యామ్నాయం

నిర్దిష్ట కార్యక్రమం రూపొందించేందుకు ఉన్నతస్థాయిసంఘం ఏర్పాటుకు సూచన

నగరం, అక్టోబరు 13:

దిగుమతుల ప్రత్యామ్నాయానికి నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించడానికి, వివిధ సంస్థల కృషిని సమన్వయం చేయడానికి ఉన్నతాధికారసంస్థను ఏర్పాటుచేయాలని దిగుమతులకు ప్రత్యామ్నాయం విషయంపై ఇక్కడి రెండు రోజుల పాటు జరిగిన గోష్ఠి సూచించింది.

భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సహకార్య ఆధ్వర్యాన ఏర్పాటు అయిన ఈ గోష్ఠి నిన్న ఇక్కడ సమాప్తమయింది. పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వాధికారులు, పరిశోధనాగారాల ప్రతినిధులు దీనికి హాజరైనారు. పరిశ్రమలోని వివిధ వర్గాల మధ్య నెలకొనివున్న పరస్పర భిన్నాభిప్రాయాలతో సామరస్యతను సాధించడానికి ఈ ఉన్నతాధికార సంస్థ కృషి చేయాలని కూడా ఈ గోష్ఠి సూచించింది.

దిగుమతి విధానం పాత్ర ప్రముఖమైనదే అయినా, దిగుమతి కంట్రోలు యంత్రాంగానికి కొన్ని పరిమితులు కలవని తనకు తానుగా యీ యంత్రాంగం దిగుమతులకు తగిన ప్రత్యామ్నాయం కల్పించ జాలదని పేర్కొన్నది.

ప్రస్తుత సుంకాల పద్ధతిలో కొన్ని ఇబ్బందులుకలవని, పెక్కు సందర్భాలలో తయారైన వస్తువులతో పోలిస్తే ముడి సరకుకు సుంకం అధికంగా వసూలు చేయడం జరుగుతున్నదని, అందువల్ల తగిన చర్య అవసరమని సూచించింది.

దిగుమతులకు ప్రత్యామ్నాయం విషయంలో పరిశోధన, అభివృద్ధి ప్రముఖ పాత్ర నిర్వహించగలవు కనుక, టారిఫ్ కమిషన్ దీనికి తగిన మొత్తం కేటాయించాలని కోరింది.

దేశంలో తగిన మేరకు నిల్వలు లభ్యమవుతున్న ఇంకా కొన్ని వస్తువుల దిగుమతికి అనుమతిస్తున్న విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ దేశంలో వస్తువులకి మించి అధికంగా అవసరాలు ఉన్నప్పుడు మాత్రమే దిగుమతులకు అనుమతించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

దిగుమతిచేసుకునే వాటికంటే దేశంలో తయారయే యంత్రాలు, పరికరాలు, విడిభాగాలకు ధరరీత్యాకొంత లాభం వుండాలని ఈ గోష్ఠి అభిప్రాయ పడింది.

కిరణ్



కాంతివంతంగా వెలగటానికి • ఎక్కువ కాలం వెలగటానికి

DF-ITL-67

Coromandel
gromor

పవిత్ర కృష్ణాపుష్కర సందర్భమున
విజయవాడ విచ్చేయు పేలాది యాత్రికులకు
మా శుభాకాంక్షలు

కృష్ణా పుష్కరము

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

* అక్టోబరు 1 నుంచి 31 వరకు విజయవాడలో జరిగే ఎగ్జిబిషన్‌లోని కోరమాండల్ వారి స్టాలు (నెంబర్ 25)ను దర్శించండి.

KFTEL-10

హైవే డ్రైవర్
ఎక్కువ బరువును తోలగలడు

డన్‌లప్ హైవే టైరులను వాడితే ప్రతి ట్రిప్పుకు మీరు ఎక్కువ లాభం సంపాదించవచ్చు. ఈ టైరులకు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ వున్నందున అవి ఎక్కువ బరువును మోయగలవు కనుక ఎక్కువ లాభాలు తీయవచ్చు. డన్‌లప్ టైర్ విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినందున ఎంత దూరం ప్రయాణంచేసినా అవి వేడెక్కవు. అందుచేత మధ్యలో ఆగి కాలాన్ని వ్యర్థపరచవలసిన అవసరం వుండదు. అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ ఎక్కువసార్లు రీట్రేడ్‌లు చేయడానికి అనుకూలమైనది కూడా.

డన్‌లప్ హైవే



ఇప్పుడు
అదనపు
హెవీ డ్యూటీ
కేసింగ్‌తో

గట్టిదేగాక, నడిచినంతసేపు వేడెక్కకుండా వుండేది

DGC-43 TEL

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి సైద్ధాంతిక పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును. సైద్ధాంతీకరించుటకు, ప్రభుత్వయోగ్యత 'B' ప్రిస్క్రిప్షన్‌ను వంపబడును. ఇది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపత్స్, 6, స్ప్రింగర్ వీధి, మద్రాసు-1.

పుస్తకములు

5 పుస్తకములు సెట్టు రు. 5-50 (1 కోక్కోకశాస్త్రం (2) సుహాగాత్ (3 మంచిన పద్దతులు (4 84 అవసములు (5) రహస్య ఫోటోఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ కాదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS, (WAT-7) Beat No. 13, Aligarh.

ROCKFORT brand DALMIA CEMENT

ఇప్పుడు

సిమెంటు తయారీ అవసరమున్న చోటనూ

సులభంగా దొరుకుతోంది

డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ మరియు పనివిభాగము: డాల్మియాపురము (మద్రాసురాష్ట్రం)

సేల్స్ మార్కెటింగ్ ఏజెంట్లు: సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్రైవేట్) లిమిటెడ్, డాల్మియాపురము (మద్రాసు స్టేట్)

MMGI

మొదటి ఐదింట్లో ఒకటి

	1967 అంకెలు (కోట్లలో రూపాయిలు)
పెట్టుబడి మరియు నిధులు	1.17
డిఫర్డ్‌మెంటల్ నిధులు,	1.15
మొత్తం ఆదాయం	3.94
మిగులు ప్రీమియం	2.18

నిర్దిష్టమైన వ్యవహార ఒడంబడికల విషయమై కాంట్రాక్టులకు ఎర్పడిన నమ్మకము. వ్యక్తిగత సేవాపరంపర కలసి, జనరల్ ఇన్సూరెన్స్ రంగంలో యంయంజిఐ యొక్క ప్రగతికి తోడ్పడాలు.

ఫైర్, మెరైన్, మోటార్, వర్కస్‌నల్ యాక్సిడెంట్ తదితర బహువిధ ఇన్సూరెన్సులు

TVS నిస్సందేహంగా నమ్మండి - టి.వి.యస్

మదరాసు మోటారు అండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: 52 పీటర్స్ రోడ్, మదరాసు-14.

సిటి సెర్‌విసింగ్ యూనిట్, 93, మింట్ స్ట్రీట్, మద్రాసు-1.

ఆఫీసులు: బెంగళూరు-బల్లారి-బీజాపూర్-బొంబాయి-కలకత్తా-కాలికట్-విత్తూరు-కొచ్చిన్-కోయంబత్తూరు-కడలూరు-దావణగిరి-దిండిగల్-గోవా-గుడివాడ-గుంటూరు-హుబ్లి-కాకినాడ-కర్నూలు-మధురై-మంగళూరు-మచిలీపట్నము-మైసూరు-నెల్లూరు-న్యూ ఢిల్లీ-సేలం-శికందరాబాదు-షిమోగా-తిరుచురాపల్లి-తిరునల్వేలి-తిరుపూరు-తిరుచూరు-త్రివేంద్రము-టూటికారిన్-వెల్లూరు-విజయవాడ-విశాఖపట్టణము.

MMGI-4699

ఇరానీ కప్ క్రికెట్ పోటీలు

హనుమంతసింగ్ నాయకత్వం

బొంబాయి, అక్టోబరు 13: రంజీ ట్రాఫీ ఛాంపియన్‌లో ఆడే తతిమ్మా క్రికెట్ జట్టుకు హనుమంతసింగ్‌ను నాయకునిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ ఇరానీ కప్ పోటీలు బ్రబోర్న్ స్టేడియంలో యీ నెల 26, 27, 28, 29 తేదీలలో జరుగుతాయి.

గాంధీనగర్ సెంటర్‌లో వినాయకుని విగ్రహం!

విజయవాడ, అక్టోబరు 13: ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళనలో గాంధీనగర్ సెంటర్‌లో కాళీఅయిన శ్రీ సంజీవరెడ్డి విగ్రహంస్థానంలో సిద్ధి వినాయకుడు తిష్ఠవేసి కూర్చున్నాడు. ఎవరు కూర్చోపెట్టారో తెలియదు.

ఇన్నాళ్ళనుంచి ఆ స్థానం ఖాళీగానే వుండిపోయింది. ఇటీవల మున్సిపల్ అధికారులు ఆ విగ్రహ పీఠాన్ని బాగుచేసి పైన ఒక విద్యుద్దీపం ఏర్పాటు చేశారు.

ప్రకటన

తేది 14-10-1968 నుంచి యీ దిగువ నుదహరించిన వారిని ఆంధ్రపత్రిక దినపత్రిక, నచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు మా న్యూస్ వెండరుగా నియమించడమైనది.

పేరు	వూరు	జిల్లా
శ్రీ యస్. అంజయ్య,	కేసముద్రం,	ఖమ్మం

మేనేజరు, ఆంధ్రపత్రిక.

పాదాలలో మేకులా?

చింతపడవద్దు

పాదాలలోని మేకులను (వేళ్లలో పాగాట్టి నస్తగా మారు పైపూతకాదు. వెల రు. 5/- స్థానంగా లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.

శ్రీ అంబికా మెడికల్ హాల్

పి.బి. నెం. 300, 19, కుమరప్పముదలి వీధి, (మరుగన్ టాకీస్ సమీపం) మద్రాసు-1. ఫోన్: 37533.

1968-69 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డుమీద మీ పుష్పమి పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి చేము మీకు రాబోవు నవ్వెండు నెలలలోజరుగ ముఖ్య సంఘటనల అనగా వ్యాపారంలో లాభనష్టాలు, సరి సులో ప్రమోషన్ అండ్ ట్రాన్సఫర్, పిల్లల జననం, వివాహ ముఖ సంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1.25 లకే పంపెదము. పోస్టేజీఅదనంఒకరిపాచూచినత్పత్తి చెందగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (A.P.M)
P. B. 86 JULLUNDUR CITY

మూలశంకకు

త్వరగా నమ్మకమైన

హెడన్‌సాతో

చికిత్సను పొందండి

-శస్త్రచికిత్స అవసరములేదు!

DOL-337.TEL

రాష్ట్రంలో బ్యాంకి డిపాజిట్ల స్థితి

తలసరి రాబడిలో 12 శాతం మాత్రమే చేరిక

హైదరాబాద్, అక్టోబరు 13: ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయానికి ప్రసిద్ధి చెందిన జిల్లాలలో, బ్యాంకుల వనతులు తక్కువగా వున్నకారణాన, ఆ ప్రాంతాలలో బ్యాంకి డిపాజిట్లు తక్కువగా ఉంటున్నట్టు రిజర్వు బ్యాంకివారు సేకరించిన ఆంకెల వల్ల తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలోను, తొమ్మిదిజిల్లాలలో 50 బ్యాంకిల బ్రాంచిలు మాత్రమే వున్నాయి. అన్నింటికంటే తక్కువ బ్రాంచీలు (అయిదు) వున్నది మెదక్‌జిల్లాలో.

ఎక్కువ బ్యాంకులు వున్నజిల్లాలలో బ్యాంకి డిపాజిట్లు అధికంగానే వున్నాయి. అయినప్పటికీ సారవంతమైన డెల్టాజిల్లాలు కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో వున్న బ్యాంకుల బ్రాంచీల సంఖ్య 125 మాత్రమే.

వ్యవసాయంతోపాటు పరిశ్రమలు, వాణిజ్య సంస్థలవల్ల మొత్తం రాబడి హెచ్చుగా వున్న జిల్లాలలో బ్యాంకు డిపాజిట్లు మొత్తం అధికంగా వుంది. ఉదాహరణకు, పశ్చిమ గోదావరిజిల్లాలో మొత్తం ఆదాయం 71 కోట్ల రూ.లు కాగా, బ్యాంకి డిపాజిట్లు అయిదు కోట్ల రూపాయలుగా వుంది. గుంటూరు జిల్లాలో మొత్తం ఆదాయం 113 కోట్ల రూ. (అందులో వ్యవసాయ విభాగం 66 కోట్ల రూ.)లోను బ్యాంకులలో డిపాజిట్‌గా చేసిన మొత్తం 10 కోట్ల రూ.లు మాత్రమే.

రిజర్వు బ్యాంకు వారు సేకరించిన వివరాలనుబట్టి, జిల్లాలో తలసరి రాబడికి—పొదుపుచేసిన మొత్తాలకు సరైన సంతులనం కనిపించడం లేదు.

అత్యధిక తలసరి ఆదాయాన్ని కలిగివున్న కృష్ణాజిల్లాలో పొదుపు నూటికి రెండు రూపాయలుగా వుంది. అతి తక్కువ తలసరి ఆదాయంవున్న విశాఖపట్నం జిల్లాలో పొదుపు నూటికి ఎనిమిది రూపాయలుగా వుంది.

వెనుకబడిన ప్రాంతంగావున్న తెలంగాణాలోని పెద్దజిల్లాలలో తలసరి రాబడి—బ్యాంకి డిపాజిట్లు శాతం 10 రూ.లను మించలేదు. అసలు యీ జిల్లాలలో వాణిజ్య బ్యాంకుల సంఖ్య పదికి మించిలేవుకూడా.

రాష్ట్రం మొత్తాన్ని బట్టిచూస్తే, తలసరి రాబడిలో 12 శాతం మాత్రమే బ్యాంకులలో డిపాజిట్లుగా చేరుతున్నది.

వాలుగు సారవంతమైన కోస్తాజిల్లాలలో తలసరిని బ్యాంకి డిపాజిట్లు 36 రూ.లుగా వుంది. ఇక్కడ సగటున తలసరి రాబడి 360 రూ.లు. విశాఖపట్టణం జిల్లాలో తలసరిరాబడి 298 రూ.లు. కాగా బ్యాంకి డిపాజిట్లుగా 55రూ.లు వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్యం బ్యాంకుల సంఖ్య 461. అంటే దేశం మొత్తంలోని బ్యాంకీల బ్రాంచీలలో ఆరు శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో కలవన్నమాట. (యు.ఎన్.ఐ.)

—:o:—

డెల్టా గన్నవరం హత్య కేసు

ఎలుగురు నిందితుల అరెస్టు

అంబాజీపేట, అక్టోబరు 13: డెల్టా గన్నవరం హత్య కేసులో నిందితులు పోలిసెట్టి సూర్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి రాధాకృష్ణ, సలాది జగన్నాథం లేక జగం, యాతం వెంకటరావులను ఈ నెల 11వ తేదీన ఐ. పి. సి. 302 సెక్షన్ కింద నేరారోపణ చేసి అరెస్టు చేశారు రిక్షా డ్రయివర్లు వెన్నవల్లి ఆనందరావు, చుట్టుగుళ్ల తాతయ్యలు ఇచ్చిన ప్రకటనను పురస్కరించుకొని 11వ తేదీన నిందితులపై పై సెక్షన్ కింద నేరారోపణ చేశారు. వీరి ప్రకటనలు పురస్కరించుకొని అమలాపురం డి. ఎస్. పి. శ్రీ ఎం. ఎ. అన్వారి, అంబాజీపేట ఎస్. ఐ. శ్రీ ఎ. కె. భాషాల పర్యవేక్షణలో నిందితులను డెల్టా గన్నవరం పట్టి అరెస్టుచేసి, కొత్తపేట జ్యూడిషియన్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు జ్యూడిషియన్ కస్టడీ నిమిత్తం పంపారు.

ఈ సంఘటనపై పోలీసుల సమాచారం ఈ కిందివిధంగా తెలుపుతున్నది: 'గతసెప్టెంబర్ 25వ తేదీ రాత్రి నిందితులు 25 సంవత్సరాల వయస్సు కల ఒక గుర్తు తెలియని స్త్రీని రిక్షాలో డెల్టా గన్నవరంలోని రైస్ మిల్లులు తీసుకొనివెళ్లారట. నాలుగయిదు గంటల తర్వాత ఆ స్త్రీని అదే రిక్షాలో డెల్టా గన్నవరం పట్టణాల అత్తెడెక్ట్ 4వ ఆర్డి వద్దకు తీసుకొని వచ్చి, అపస్మారక స్థితిలో ఉన్న ఆ స్త్రీని అక్కడ నుంచి నదిలోకి త్రోసివేశారట.''

మొదట సెప్టెంబర్ 26వ తేదీన అమలాపురం పరిస్థితులలో మృతిపింద కేసు రిజిస్టరు చేశారు. ఆ తర్వాత ఇద్దరు సాక్షులు అందజేసిన సమాచారం పరిశీలించి ఈ నెల 11వ తేదీన ఐ. పి. సి. సెక్షన్ 302 కింద నేరారోపణ చేశారు. (స్టా. వి)

—:o:—

అయూబ్ ఖాన్ దమన నీతి

కలకత్తాలో సంయుక్త సోషలిస్టుల ప్రదర్శనలు

కలకత్తా, అక్టోబరు 13: ఫ్యూడల్ మోద, బెలూచిస్తానీయులపట్ల, అయూబ్ పాకిస్తాన్‌లోని స్వతంత్రవాదులపట్ల, అయూబ్ ఖాన్ అనుసరిస్తున్న దమన నీతికి, వారిని పెడుతున్న చిత్రహింసలపట్ల నిరసనగా యిక్కడి పాక్ డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయం ఎదుట 200 మంది సంయుక్త సోషలిస్టు ప్రదర్శకులు నినాదాలుచేసి, ప్రదర్శనలు జరిపారు. వీరు ఒక విజ్ఞాపన పత్రాన్ని కూడా సమర్పించారు.

ట్రినిడాడ్‌కు భారత్ సాంకేతిక సహాయం

శ్రీమతి ఇందిర, ట్రినిడాడ్ సంయుక్త ప్రకటన వివరణ

పోర్ట్‌ఆఫ్‌స్పెయిన్, అక్టోబరు 13—ట్రినిడాడ్, టొబాగోల ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే ప్రాజక్టులు, కార్యక్రమాలకు సాంకేతిక సహాయాన్ని అందజేయుటకు భారత్ సూత్రప్రాయంగా అంగీకరించింది.

శ్రీమతి ఇందిరాగాంధి ట్రినిడాడ్, టొబాగో పర్యటన ముగింపు సందర్భంగా శ్రీమతిగాంధి, ట్రినిడాడ్, టొబాగో ప్రధాని శ్రీ ఎరిక్‌విలియమ్స్ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, రెండు దేశాల మధ్య దూరం ఎక్కువ అయినా పరస్పరం సన్నిహిత సహకారానికి అవకాశం వున్నదని కూడా అంగీకరించారు.

రెండు దేశాల మధ్య వాణిజ్యం పెంపొందించుటకు గట్టి కృషి జరగాలనీ, పరస్పర సహకారంతో విద్య, సాంస్కృతిక పరిశ్రమలు స్థాపించుటకు పథకాలు రూపొందించు కోవాలనీ ఉభయ ప్రభుత్వ నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

సంయుక్త ప్రకటనలో పేర్కొనబడక పోయినా, ట్రినిడాడ్‌టొబాగో కుటుంబ నియంత్రణ, సమాజ అభివృద్ధి రంగంలో భారత దేశ సహాయాన్ని కోరినట్లు తెలియవస్తున్నది.

ఉభయదేశాల సాంస్కృతిక సన్నిహితత్వం గురించి సంయుక్త ప్రకటన వివరించింది. ''ప్రజాస్వామిక సూత్రాలు, సంస్థలపట్ల, జాతుల మధ్య, మతాలమధ్య సహనం గురించి ఇద్దరు ప్రధానులు తమ గట్టి అనుకూల్యతను వ్యక్తం చేశారు'' అని సంయుక్త ప్రకటనలో వివరించారు.

''భారతీయ సంతతికి చెందిన ట్రినిడాడ్, టొబాగోపౌరులతో జాతిపరంగా, సాంస్కృతిపరంగా సంబంధాలను కోరుతున్నప్పటికీ, వారు నివసిస్తున్న దేశంతోపూర్తిగా ఏకీభావం చేయాలని భారత్ భావిస్తున్నది'' అని కూడా వివరించబడింది.

రష్యా-ఇరాన్ ఒప్పందం

టీరుట్, అక్టోబర్ 13: ఇరాన్ నిన్న 75 కోట్ల రూపాయిల మేరకు ఆయుధ సహాయం విషయంలో రష్యాతో కొత్త ఒప్పందం చేసుకున్నట్లు ''ఆలనే'' వారపత్రిక నిన్న తెలిపింది.

విశాఖ జిల్లాలో సహాయ కార్యక్రమాలు

రెవిన్యూబోర్డు సభ్యుని సమీక్ష

("స్వకీయ విశేషిరి")

విశాఖపట్నం, అక్టోబరు 13: ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ ఆర్. విఠల్‌రావు మొన్న నాలుగు గంటల సేపు శ్రీకాకుళం—విశాఖపట్నం జిల్లాలలో జరుగుతున్న దుర్భిక్ష నివారణ కార్యక్రమములను సమీక్షించారు.

శ్రీకాకుళంజిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి వారి రెవిన్యూ సిబ్బంది, విశాఖజిల్లా కలెక్టరు శ్రీ పి. యల్. శివరాం, జాయింటు కలెక్టరు శ్రీ బి. యస్. యుగంధర్ దుర్భిక్ష నివారణ కార్యక్రమములు జరుగుతున్నవి ఇంకా జరుగవలసినవి సమగ్రంగా రెవిన్యూ బోర్డు సభ్యునికి వివరించారు.

ప్రభుత్వం ప్రస్తుతానికి విశాఖజిల్లాకు రూ: 35 లక్షలు శ్రీకాకుళం జిల్లాకు రు: 35 లక్షలు, దుర్భిక్ష నివారణకు ఇచ్చింది. ఇందులో రు: 20 లక్షలు కార్యక్రమములకు, రూ: 15 లక్షలు తక్కావీ బుణములకు కేటాయించారు.

రూ: 20 లక్షలు సక్రమంగా ఈ రెండు నెలలో కార్యక్రమములు కొనసాగించగలిగితే అధిక ద్రవ్యము రెండు జిల్లాలకూ లభిస్తుంది. పుష్కలంగాకావలసినంత ఖర్చుచేసే పద్ధతిపై ఇద్దరు జిల్లా కలెక్టర్లు అభ్యంతరము లేకుండా ఖర్చు చేయవచ్చును. ద్రవ్యానికోటాలు లేదు. ఏ కార్యక్రమము చేపట్టాలి, ఏ కార్యక్రమము కొనసాగించాలనే అంశం కలెక్టర్ల పట్టం.

ఈ మధ్య ఈ చుట్టుపట్ల ఏర్పడిన వాయుగుండముతీవ్రత వర్షాలు కురిశాయనీ అందువల్ల ప్రోత్సాహకరమైన వాతావరణం ఏర్పడిందనీ ఇక కరువు పనులకు డబ్బు అవసరమని ప్రభుత్వము భావిస్తే ఈ రెండు జిల్లాల ప్రజలు ఇబ్బందిపాలవుతారు. ఈ నెల అంతా ఆశించినట్లుగా వర్షములు పడితే ఇప్పుడు జరుగుతున్న పనులకూ వాటికీ పనులు జరగటం జరుగుతుంది. వత్సరితాలు రావటానికి చాలాకాలం పడుతుంది.

పడ్డ వానలవల్లనూ పలసలుపోయే ప్రజలు పలసలు పోవడం మానలేదు. పలసపోయిన ప్రజలు తిరిగి రావడములేదు. బొత్తిగా కొనుగోలు శక్తి పోయిన ప్రజలకు కొనుగోలు శక్తి కలుగ లేదు. వానలు పడక మునుపు అనుకున్న దుర్భిక్ష ప్రణాళికలను సంపూర్తిగా జరుపవలసిన అవసరం వుంది.

జనరల్ కుమారమంగళం

బాగ్దాద్, అక్టోబర్ 13: భారత్ పదాతిదళాల అధిపతి జనరల్ కుమారమంగళం ఇరాక్‌లో అయిదురోజుల పాటు పర్యటించే సైనికాధికారుల బృందం నాయకునిగా నిన్న ఇక్కడకు వచ్చారు.

ఇరాక్ సైన్యాధిపతి అన్సారి అహ్వానంపై కుమారమంగళం ఇక్కడకు వచ్చారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: అక్టోబర్ 14 సోమవారం—ఉదయం గం. 7—36 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. 15 మంగళవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: అక్టోబర్ 14 సోమవారం ఉదయం గం. 7—36 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది (భూప్రయోగం మంచిదికాదు) 15 మంగళవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. ఉదయం గం. 7—17 వరకు స్థిరయోగం సామాన్యం తరువాత వర్జమానయోగం మంచిది.

జన్మదినఫలం: అక్టోబరు 14—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధి సాధించగలరు. ఇదివరకు యేవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూర్తి చేయగలరు. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి ఎక్కువ అవుతుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామ్యంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

14-10-1968 సోమవారం

శక. సం. 1890 ఆశ్వయుజ మాసం 22

మేషం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. ప్రయాణాలోచనలు చేస్తారు. మిత్రుల సహాయం లభించగలదు. అశ్విని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. ప్రయోజనం గల సరిదయాలు ఏర్పడతాయి. రోహిణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం

వ్యాపారంలో అదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

లక్ష్య రాబడిని వ్యవహారాల్లోనే నిత్యం వృద్ధి కలిగిస్తుంది. ఆరోగ్యం బాగా ఉండదు. పుష్యమి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మఘా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడంలో అవసరం.

కన్య

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. బంధువులకు సహాయం చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉత్తర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. చిత్తా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృశ్చికం

కొన్ని వ్యవహారాల్లో మీరు ప్రయోజనం లేని శ్రమకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

ధనుస్సు

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం

మకరం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమమీద నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిష్ఠల సంపాదనం సమకూరుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

మీరు ముందుగా లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మీనం

సామాన్యమైన ఏమలను కూడా నిశితమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగుపాటులు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. రేవతి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

- మహా వి

ట్రాన్సిస్టర్

వెలకు 10/- వంతున వాయిదాపద్ధతిన జపాన్ మోడల్ ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ పొందండి. వెల రు. 265/- Capital Traders (APM) P.B.1477, Delhi-6

కావలిపురం గ్రామ పంచాయితీ

తెండరు నోటీసు

కావలిపురం గ్రామ పంచాయితీ తాలూకు ఈ క్రింద నుదహరించిన పనులు చేయుటకుగాను 24-10-68వ సం:రం తేదీ సాయంకాలం 4 గంటల వరకు సర్పంచ్ మరియు వారిచే అనుమతి పొందిన మరియొకరిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసు పని చేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. పంచాయితీ ఏరియాలోగల పెద్ద వెంకటేశ్వర్లుగారి యింటి వద్దనుండి వానం శెట్టి వరసింహులు యింటి వరకు పక్కా డ్రెయిను కట్టుట: రూ. 5000/-
2. రావలిపురం పంచాయితీ ఏరియాలోగల జత్తిగవారి వీధికి లేటరేటు పెటలు రోడ్డు పారచేయుట: రూ. 1600/-
3. నడివీధి రోడ్డు తారు రోడ్డుపోయుట: రూ. 4100/-
4. పెద్దవారి వీధి రోడ్డు తారు రోడ్డు: రూ. 4100/-.

పారిదర్ల తాత అనే స్వామి, సర్పంచి.

సిటి సివిల్ కోర్టు, మద్రాస్

O S No 5850 of 1967

వాదులు: సి. కులశేఖరం బ్రదర్స్.

ప్రతివాదులు: ఎం. నరసయ్య & బ్రదర్స్ మరి యిరువురు.

1. ఎం. నరసయ్య & బ్రదర్స్, 2. ఎం. సోమయ్య (3) ఎం. నరసయ్య, మంచిర్యాల, ఆదిలాబాద్‌జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాదులు వి. 1495 మరియు ఖర్చులు రాబట్టుకొనుటకు ప్రతివాదులైన మీ పైన దావా దాఖలు చేసియున్నారు. కావున మీరు మద్రాస్ 8వ అసిస్టెంటు సిటీసివిల్ జడ్జి యెదుట 26-10-1968న 11 గంటలకు హాజరుకావలసియున్నారు. అట్లు మీరు రాకతప్పినయెడల మీ పరోక్షంలో దావా విచారించి తీర్మానింపబడును.

మెసర్స్ వి. ఎన్. శ్రీనివాసరావు, వి. ఎన్. నాగరాజారావు.

వాదుల తరపు అడ్వకేట్లు, మద్రాసు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పశువుల వేలం

20-10-68 ఆదివారం ఉదయం 11-00 గంటలకు విశాఖపట్టణం డైరీ ఫారములో ముర్రా జాతిగేదెలు, దున్నపోతులు, ఒంగోలు ఆవులు, పడ్డలు, సంకరజాతి ఆవులు, పెయ్యలు గోడెదూడలు, గరప్పెయ్యి మొత్తము 46 పశువులు వేలంతో అమ్మబడును.

వేలం సరకులు వివరములు ఫారము ఆఫీసునుండి పొందవచ్చును. డైరీఫారం విశాఖపట్టణానికు 5 మైళ్లు. 7వ నంబరు సిటీబస్సులో రావచ్చును.

(సం) వి. నారాయణరావు, సూపరింటెండెంటు, ప్రభుత్వ డైరీ ఫారం, విశాఖపట్టణం.

ది నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

పి. ఓ. టేక్ హ్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-10.

ఒక్కొక్క సెంటర్‌నకు యెదురుగా తెలుపబడిన యీ క్రింది సెంటర్లలో, ఆయా పృత్తులలో, 1969 జనవరి 1వ తేదీ నుండి ప్రారంభింపబడు యీ క్రింది రెండు కోర్సులలో సాంకేతిక శిక్షణ పొందగోరువారి నుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఎ. వర్క్‌షాప్ (అడ్వాన్సుడ్) కోర్సు—

ప్రాటో టైపు ప్రొడక్షన్ & ట్రెయినింగు సెంటర్, టేక్ హ్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-20. (1) మెషిన్ ఫిట్టర్ (2) టర్నర్ (3) పెయింటర్ (ఇండస్ట్రియల్) (4) మెషినిస్ట్ (5) షీట్ మెటల్ (6) పాండరీ (7) ఎలెక్ట్రో ప్లేటింగ్ (8) హీట్ ట్రీట్ మెంటు (9) ప్యాటర్న్ మేకింగ్ (10) వెల్డర్ (11) ఫుడ్ వర్కింగ్ (12) పార్జింగ్ (13) మెటీరియల్ టెస్టింగ్ (14) ఇన్‌స్పెక్టర్.

ప్రాటోటైప్ ప్రొడక్షన్ & ట్రెయినింగ్ సెంటర్, భావనగర్‌రోడ్, అజీ ఇండస్ట్రియల్ ఎస్టేట్, రాజకోట్, (1) ఫిట్టింగ్, (2) లేత్ వర్కు, (3) మెషినిస్టు, (4) ప్యాటర్న్ మేకింగ్, (5) వెల్డింగ్, (6) షీట్ మెటల్, (7) పాండరీ, (8) ఎలెక్ట్రో ప్లేటింగ్.

ప్రాటోటైప్ ప్రొడక్షన్ & ట్రెయినింగ్ సెంటర్, పి. బాక్స్ నెం. 24, హావుర, (1) టర్నర్, (2) మెషినిస్ట్ (మిల్లర్), (3) మెషినిస్ట్ (గ్రైండర్) (4) మెషినిస్ట్ (షేపర్ & ప్లేనర్), (5) మెషినిస్ట్ (డ్రిల్లింగ్ & బోరింగ్) (6) టూల్‌మేకర్ (7) మెషిన్ ఫిట్టర్, (8) వెల్డర్ (గ్యాస్ & యెలక్ట్రిక్), (9) హీట్ ట్రీట్ మెంటు (10) ప్యాటర్న్ మేకింగ్, (11) మోల్డర్, (12) పెయింటర్ (ఇండస్ట్రియల్), (13) బ్లాక్ స్మిత్ (పోజ), (14) ఎలెక్ట్రో ప్లేటర్, (15) మెటీరియల్ టెస్టింగ్, (16) ఎన్‌స్పెక్టర్, (17) ఎలెక్ట్రికల్ మెషరింగ్ ఇన్‌స్ట్రుమెంటు.

బి. డ్రాఫ్ట్‌స్మన్ మెకానికల్ (అడ్వాన్సుడ్) కోర్సు.

ఈ కోర్సు— ప్రాటో టైప్ ప్రొడక్షన్ & ట్రెయినింగ్ సెంటర్, హావుర & రాజకోట్—నందు మాత్రమే నడుపబడును.

ప్రవేశ అర్హతకు నిబంధనలు

అర్హతలు: ఏ కోర్సు: వర్క్‌మన్ (అడ్వాన్సుడ్) కోర్సు: (ఎ) ముఖ్యంగా మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానము. ఇతర విధముల అర్హులైన వారి విషయములో అక్కువ విద్యార్హత కూడా ఆమోదింపబడును. టూల్‌మేకర్ & మెటీరియల్ టెస్టింగ్ వృత్తుల వారికి మెట్రిక్యులేషన్ లేక అందుకు సమానము. లెఖలు/సైన్సు ఒక సబ్జెక్టుగా చదివియుండవలెను. (బి) ఇంగ్లీషు చదువుటకు మరియు వ్రాయుటకుసామర్థ్యముగలవారికి ప్రాధాన్యత చూపబడును.

బి. కోర్సు. డ్రాఫ్ట్స్‌మన్ మెకానికల్ (అడ్వాన్సుడ్) కోర్సు: (ఎ) మెట్రిక్యులేషన్ లేక దానికి సమానము (బి) ఇ

పరస్పర శ్రేయస్సుకు భారత్ నేపాల్‌ల దృఢ సంబంధాలు

రాజుమహేంద్రఇచ్చినవిందులో రాష్ట్రపతిజకీర్ హుస్సేన్ సూచన

పొరుగు దేశాలతో భారత్ శాంతినే కాంక్షిస్తోందని స్పష్టీకరణ

కాట్మండు, అక్టోబర్ 13:

ఉభయ దేశాల శ్రేయస్సు దృష్ట్యా భారత్, నేపాల్‌ల మధ్య యివ్వడుతున్న పరస్పర విశ్వాసాన్ని, సుహృద్భావాన్ని, సౌహార్దతను, మైత్రిని మరింత పటిష్ఠం చేసి పెంపొందించవలసి వున్నదని రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్నిక్కడ చెప్పారు.

తమ గౌరవార్థం నేపాల్ రాజు మహేంద్ర ఇచ్చిన విందులో రాష్ట్రపతి మాట్లాడుతూ, భారతదేశం ఎప్పుడూ శాంతియుత సహజీవనానికే కట్టుబడి వున్నదనీ, అంతే కాని రాజకీయ, లేదా ఆర్థిక ఆధిపత్యాన్ని కాంక్షించలేదనీ స్పష్టం చేశారు. భారతదేశం ఎప్పుడూ మరో దేశంపై దాడి చేయలేదనీ, ఇరుగు పొరుగు దేశాలతో శాంతియుతంగాను, అవగాహనతోను ఉండాలని చిత్తశుద్ధిగా భావిస్తోందనీ ఆయన చెప్పారు. ఇతరుల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యాన్ని కూడా భారతదేశం వ్యతిరేకిస్తోందన్నారు.

తమ పట్ల నేపాల్ ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు తాము ముగ్ధులమయ్యామంటూ, భారత, నేపాల్ దేశాల మధ్యగల సన్నిహిత మైత్రి, సంబంధాలకు తమ చిహ్నమన్నారు

ఉభయ దేశాల శ్రేయస్సు దృష్ట్యా భారత, నేపాల్‌ల మధ్య గల పరస్పర విశ్వాసం, మైత్రి, సుహృద్భావం సంబంధాలను మరింత పటిష్ఠం చేసికోవలసి ఉన్నదన్నారు.

భారత్, నేపాల్ దేశాలు రెండూ అంధ ఒకదాని నొకటి మద్దతు చేసుకుంటున్నాయనీ రాష్ట్రపతి అన్నారు.

గాంధిజీ శత జయంత్యుత్సవాలను ప్రస్తావించి, ప్రపంచానికి సత్యం, అహింస అనే మహత్తర ఆశయాలను గాంధిజీ యిచ్చారన్నారు. వాటికి ఆయన తమ రాజకీయ, వ్యక్తిగత జీవితాలలో కార్యరూపం ఇచ్చారన్నారు. న్యాయానికి సత్యం, అహింసలు పునాదిరాయి అన్నారు. బలంగల వానిదే హక్కు అనే విధానాన్ని విడనాడినప్పుడు మాత్రమే వివిధ దేశాల స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాలను మర్యాదతో చూడగలమన్నారు. గాంధిజీ చూపిన సంధానే భారత దేశం కట్టుబడి ఉన్నదనీ, ఈ సంధానుంచి భారత దేశాన్ని ఎవరూ మళ్ళించలేరని రాష్ట్రపతి చెప్పారు.

నేపాల్ ప్రజలకు, ప్రభుత్వానికీ భారత దేశ మైత్రి, సౌభ్రాతృత్వాలు ఎప్పుడూ ఉండగలవని రాష్ట్రపతి హామీ ఇచ్చారు.

రాజవంశపుల ఆరోగ్యాభివృద్ధినికాంక్షిస్తూ, రాష్ట్రపతి టోస్ట్ ప్రతిపాదించారు.

రాజ మహేంద్ర మాట్లాడుతూ నేపాల్‌కు భారత రాష్ట్రపతి రావడం ఉభయ దేశాల మధ్య అభివృద్ధి నెందుతున్న మైత్రి స్ఫూర్తికి చిహ్నమన్నారు.

వివిధ సమస్యలపై ఉభయ దేశాల దృక్పథాలు, అభిప్రాయాలు ఒకేవిధంగా ఉండకపోవచ్చునని, ఇందుకు అనేక కారణాలు ఉంటాయని మహేంద్ర అన్నారు. కాని పరస్పరం అవగాహనం చేసికోవాలనీ, సహకరించుకోవాలనీ ఈ దేశాల నాయకులు భావించినంతకాలం కలతలకు ఆస్కారంలేదనీ అన్నారు.

భారత, నేపాల్‌లు పొరుగు దేశాలంటూ, ఈ రెండు దేశాలు పరస్పర ప్రయోజనాలకు గాను శాంతికీ, మైత్రికీ కట్టుబడి ఉన్నాయని చరిత్ర,సంప్రదాయాలు రుజువుచేశాయన్నారు.

రాజుమహేంద్రతో రాష్ట్రపతి చర్చలు

నిన్న సాయంకాలం నేపాల్ రాజభవనంలో రాజుమహేంద్ర, రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ సుమారు గంటసేపు సంప్రదింపులు జరిపారు.

ఉభయదేశాలకు ఆసక్తిగల విషయాలపై యీ నాయకులు చర్చించినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ—ముఖ్యంగా ఆగ్నేయాసియా ప్రాంత పరిస్థితి కూడా వీరు సమీక్షించారు.

ఉభయ దేశాల మధ్య మరింత అర్థిక సహకారం ఆవశ్యకతను గురించి నాయకులిరువురూ చెప్పినట్లు తెలుస్తోంది.

భారత,నేపాల్ దేశాల వాణిజ్యం మున్నగు ఉభయదేశాల సంబంధాలను గురించి, ఇతర విషయాలను గురించి వీరు చర్చించారు.

రాష్ట్రపతి శ్రీ జకీర్‌హుస్సేన్ నేపాల్ రాజహేంద్రను చూడడానికివెళ్ళి, రాజ దంపతులతో కలసి తేనీరు తీసుకున్న సమయంలో నాయకులిరువురూ సమావేశమయ్యారు.

నేపాల్ పర్యటనలో రాష్ట్రపతి వెంట వెళ్ళిన విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ ప్రభృతులు నేడు నేపాల్ అధికారులతో ఉభయ దేశాల మధ్య వివిధ రంగాలలో సహకారాన్ని గురించి చర్చలు జరుపుతారని తెలుస్తోంది. రైల్వే మంత్రి శ్రీ పూనాచా కూడా రాష్ట్రపతితో వెళ్ళారు.

రాజుమహేంద్రతో చర్చల అనంతరం రాష్ట్రపతి మృత వీరుల స్మారక చిహ్నం వద్దకు వెళ్ళి, పుష్పగుచ్ఛం చేశారు.

ఈ చర్చలకుముందు రాష్ట్రపతి విజిటర్స్‌బుక్‌లో సంతకం చేశారు.

సంప్రదింపులు సుహృద్భావ పూర్వక వాతావరణంలో జరిగాయి.

ఆకాశవాణి

అక్టోబర్ 15, మంగళవారం

హైదరాబాద్

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 విజయవాడవలె 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.30 మారెళ్ళ నరసింహమూర్తి

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రగీతి 2.00 లలిత సంగీతం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 పద్యపఠనము 7.30 చిత్రగీతి 8.00 మీరు కోరిన పాటలు 8.30 మారెళ్ళ నరసింహమూర్తి 9.30 విజయవాడ వలె 10.40 జనగణమన.

హైదరాబాద్ -2

కడప (333.3 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 5.55 నుండి రా. 10.40 వరకు

మ. 2.00 తబ్లా 2.20 తబ్లా.

రా. 8.00 మరాఠీ కార్యక్రమము 8.40 శాస్త్రీయసంగీతం 9.00 చిత్రగీతాలు 10.00 వార్తలు 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాటలు 7.15 శకుంతలా ఆనందరావు 7.45 సంగీత భిక్షణ.

మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 2.00 చిత్రగీతి 2.00 లలిత సంగీతం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 పద్యపఠనము 7.30 చిత్రగీతి 8.00 మీరు కోరిన పాటలు 8.30 మారెళ్ళ నరసింహమూర్తి 9.30 విజయవాడ వలె 10.40 జనగణమన.

మద్రాసు-2

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 వయొలిన్ 8.45 గీతమంజరి 9.15 వీణ 9.45 సరస్వతీ శ్రీనివాస్ 10.30 హార్మోనీ.

మ. 12.00 వీణ 12.30 పాటశాలలకు 1.00 స్త్రీలకు 1.30 వార్తాగోష్ఠి 1.45 చిత్రగీతం.

సా. 6.30 పిల్లపాట్లు 6.45 చిత్రనాదం 8.15 "దుభాషీడు" 8.45 రూపకము 11.00 జనగణమన.

గుంటూరుమీదుగా ఎక్స్‌ప్రెస్ రైళ్ళ మళ్లింపు

రైల్వే అధికారుల సుముఖత

గుంటూరు, అక్టోబరు 13: విజయవాడ నుంచి సరాసరి కలకత్తా, ఢిల్లీ, హైదరాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను కోస్టులైను గుంటూరు మీదుగా మళ్లించడానికి రైల్వే అధికారులు సుముఖంగా వున్నట్లు స్థానిక భారత వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ తెల్లాకుల జాలయ్య తెలియజేశారు. వాణిజ్య మండలి నూతన కార్య నిర్వాహక వర్గాన్ని అభినందించేందుకు ఏర్పాటైన సభలో శ్రీ జాలయ్య ప్రసంగిస్తూ, ఇటీవల తాను జడ్చర్ల మధ్య రైల్వే మండలం సలహా సంఘం సమావేశానికి హాజరైనప్పుడు పై ప్రతిపాదనలు చేయగా సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారని త్వరలో రైల్వే ఉన్నతాధికారులు గుంటూరు రానున్నారని పేర్కొన్నారు. ఈ సభకు శ్రీ వేమూరి గుర్నాథం అధ్యక్షత వహించారు.

నిర్వర్తి గుర్రం జాషువా, రాచపూడి వెంకట సుబ్బారావు, జమిలి సమ్మాళ్ళార్, డి. హనుమంతరావు గారలు ప్రసంగిస్తూ, మండలి నూతన కార్యనిర్వాహకులను అభినందించారు. శ్రీ జాలయ్య, శ్రీ తల్లం వెంకట బాసారావు, శ్రీ జి. సాండురంగారావుగారలు ఉచిత రీతిని భృత్యత తెలియ జేశారు.

—o—

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదం

ట్రిబ్యునల్‌కు నివేదిస్తూ తీర్మానం

త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 13 : కృష్ణా—గోదావరి నదీజలాల వివాదాన్ని అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్‌కు నివేదించే లాంచనాలు దాదాపు అన్ని పూర్తయ్యాయనీ, ట్రిబ్యునల్‌కు నివేదిస్తూ ప్రకటన కొద్ది రోజులలో వెలువడగలదనీ కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్నిక్కడ వెల్లడించారు.

నర్మదా నదికి సంబంధించిన వివాదాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించే అవసరం రాదనే తాము ఆశిస్తున్నామన్నారు.

అపరిగ్రహంహిందూ ధర్మ విశిష్టత

విశ్వహిందూ పరిషత్ మహాసభలో కంచికామకోటి స్వామి వివరణ

విజయవాడ, అక్టోబరు 13. లక్ష్యంగా యోగములో అతి ముఖ్యమైన అపరిగ్రహము ఉపదేశించిన్నట్లయితే భారతదేశము అన కాళ్ళ నూనె తాను నిలబడగలగటమే కాక ప్రపంచంతో యిబ్బందిపడుతున్న దేశాలకు సహాయపడగలదు అని యీ రోజు యిక్కడ గాంధి మున్సిపల్ హైస్కూలులో జరిగిన ఆంధ్ర ప్రాంత విశ్వ హిందూ పరిషత్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆశీర్వదిస్తూ శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు ఉద్ఘాటించారు.

ఈ నాడు వెనుకపడివున్న దేశాలు సహాయం చేస్తున్న సంపన్న దేశాలు ఆయా దేశాల రాజకీయ విధానాలకు ఆ సహాయాన్ని ముడి పెట్టున్నవనీ, భారత దేశం యితర దేశాలకు సహాయ పడగలిగినస్థితికి వచ్చినప్పుడు వివిధ దేశాలు రాజకీయ విధానాలో సంబంధం లేకుండా ఆదూ దేశాల యిబ్బందులను దృష్టిలో పెట్టుకొనే సహాయ పడాలని తాము కాంక్షిస్తున్నామని స్పష్టంచేసి, అటువంటి పరిస్థితికి భారత దేశాన్ని తీసుకొని రావలసిన బాధ్యత విశ్వ హిందూ పరిషత్ మీద వుందని అని హెచ్చరించారు.

ఈ వార్షిక మహాసభ శ్రీ స్వామివారి ఆశీర్వాదంతో ప్రారంభమయింది. ప్రాంత సంఘ కార్యవర్గం నిన్న సమావేశమై మహాసభ ముందు పుంచబోవునికి కొన్ని తీర్మానాలుచేశారు. ఆ తీర్మానాలు యీరోజు ఉదయం సాయంత్రం విషయ నిర్ణయ సభలో చర్చించి ఆమోదించబడ్డాయి.

శ్రీ కాకరవర్తి భావన్నారాయణశ్రేష్ఠిస్వాగత వాక్యాలు పలికారు. అధ్యక్ష సభ అధ్యక్షులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అస్వస్థత కారణంగా సభకు రాలేని కారణంగా ఆయన ప్రసంగం చదవబడింది. అందులో ఆయన హిందువులందరు వర్ణవర్గ విభేదాలను సాంప్రదాయ తగాదాలను విస్మరించి, అందరూ ఒక్కటిగా వ్యవహరించి మన హిందూసంస్కృతిని, హిందూ ధర్మాన్ని సంరక్షించుకోవాలి అని ఉద్బోధించారు.

మన ధార్మిక సంస్థల నిధులను పాఠశాలలకు, వైద్య శాలలకు వినియోగించటం తగదని వాటిని ధర్మ ప్రబోధానికి ప్రచారానికి మాత్రమే వినియోగించాలని హెచ్చరించారు. హిందుత్వము, సంస్కృతి భాష— యీ రెండు విడదీయరాని అవినాభావ సంబంధం కల్గివున్నాయని, అందువల్ల సంస్కృత భాషా ప్రచారం కూడా పరిషత్తు ముఖ్య కార్యక్రమంలో భాగం కావాలి అని విజ్ఞప్తి చేశారు.

ఈ పరిషత్ మహాసభ జయప్రదం కావాలని ఒగద్గురు ద్వారకా పీఠాధిపతులు, పూరీ శంకరాచార్యులవారు, గురూజీ, మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు మొదలగు ప్రముఖులు సందేశాలు పంపారు.

ద్వారకా పీఠాధిపతులు తమ సందేశంలో "నేడు హిందూ ధర్మం ప్రమాద స్థితిలో పడింది. మన సర్వస్వాన్ని ఒడ్డియైనాసరే దానిని మనం సంరక్షించుకోవాలి" అని ప్రబోధించారు.

గురూజీ తమ సందేశంలో "ఈ సమావేశంలో మత ధర్మ ప్రతిష్ఠాపన కార్యంలో ఒక నిర్దుష్టమైన కార్యక్రమాన్ని రూపొందించి ఆచరణకు ఉపక్రమిస్తారు" అని ఆశించారు.

ఈ పరిషత్ యొక్క నిరంతర కృషివల్ల "మన హిందూ ధర్మం మరల పూర్వపు ఆవువ్యాప్తిని పొందగలుగుగాక" అని మధ్య పీఠాధిపతులు ఆశించారు. శ్రీ కోకా సుబ్బారావు తమ సందేశంలో "శాఖోప శాఖలుగా గ్రామస్థాయివరకు వ్యాపించిన ఒక కేంద్ర సంస్థ నేడు హిందూ ధర్మానికి అవసరం. బుద్ధ, జైన, సిక్కు మొదలగు సాంప్రదాయములన్నిటిని ఒక విశాలమైన హిందుత్వ పతాక క్రిందికి చేర్చుకొని హిందూమతము ప్రపంచ మతములలో ముందడుగువేయునుగాక" అని ఆశించారు.

అనంతరం ప్రాంత కార్యదర్శి శ్రీ తూయి లూరి లక్ష్మీనారాయణ తమ కార్యదర్శి నివేదిక సమర్పించారు. (ప్రకటింపబడింది) అనంతరం మహాసభ అధ్యక్షులు శ్రీ జటావల్లభుల పురుషోత్తం తమ అధ్యక్షోపన్యాసం చేశారు. (ప్రకటింపబడింది.) తరువాత అఖిల భారత విశ్వ హిందూ పరిషత్ ప్రధానకార్యదర్శి శ్రీ శివశంకర అప్ప ప్రసంగించారు.

తీర్మానాలు

ప్రభుత్వ కుటుంబ నియంత్రణ విధానం పాతివ్రత్యధర్మములను నాశనం చేయడమేకాక, మెజారిటీగా ఉన్న హిందువులను మైనారిటీగా మార్చడానికి దోహదిస్తేదిగా ఉన్నదనీ, అందువల్ల యీ విధానాన్ని వెంటనే విరమించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ నిన్న తీర్మానించింది.

సత్యశ్యామలమైన భారతభూమిపై పంటలు పండించలేక తన అసమర్థతను కప్పిపుచ్చుకొనుటకై కుటుంబ నియంత్రణపై కోట్ల కొలది ధనమును వ్యయము చేస్తూ ఆహార్థి తమూ రేడియో, పత్రికలద్వారా అశ్లీలమును ప్రచారము చేయు ప్రభుత్వము విధానము ప్రతినిధి సభ ఖండిస్తోంది. పాతివ్రత్య ధర్మమును నాశనము చేయుటయేగాక, హిందువులు మైనారిటీలుగా మారుటకు దారితీసే ప్రాణాంతక విధానమైనందున వెంటనే ప్రభుత్వ కుటుంబ నియంత్రణ విధానమును విరమించవలసిందిగా ప్రభుత్వమును హెచ్చరిస్తూ తీర్మానించింది. విశ్వహిందూ పరిషత్ శాఖలు సభలు సంతకముల సేకరణ, ప్రదర్శనలు మొదలగు కార్యక్రమములను కొనసాగించుటకు నిర్ణయించింది.

హిందూ మతములో భగవధ్యానమునకు, ప్రార్థనకుగల ప్రాముఖ్యమును గుర్తించి క్రమముగా ప్రాన్నమై పోతున్న యీ సాధన విశేషములు పునఃప్రతిష్ఠించుటకు ప్రతి పరిషత్తు శాఖ తన కర్తవ్యముగా యెంచవలెనని తీర్మానించింది.

—o—

శ్రీమతి ఇందిర గయానా ఆగమనం

జార్జిటవున్ (గయానా), అక్టోబరు 13: భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, తమ్ లాటిన్ అమెరికా, కారిబియన్ దేశాల పర్యటన చివరి దశలో నిన్నిక్కడకు వచ్చారు.

నాల్గవ ప్రణాళికలో విద్యకు 1300 కోట్లు

ప్రణాళికా సంఘానికి కేంద్ర విద్యా సలహా బోర్డు సిఫార్సు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13:

నాల్గవ ప్రణాళికలో విద్యకు రు. 1300 కోట్లు కేటాయించవలసిందిగా, కేంద్ర విద్యా సలహాబోర్డు నిన్న ప్రణాళికా సంఘానికి సిఫార్సు చేసింది.

విద్యపై పెట్టుబడి కేటాయింపు రు. 900కోట్లు—1000కోట్ల మధ్యవుండేట్టు తగ్గించాలని ప్రణాళికా సంఘం ప్రస్తుత ప్రతిపాదన విద్య అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీయగలదని, బోర్డు అభిప్రాయ పడింది.

కేంద్ర విద్యా సలహా బోర్డు రెండవ సమావేశం నేడిక్కడ ముగిసింది. కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నాల్గవ ప్రణాళికలో విద్యకు సంబంధించిన పథకాలపై ఆమోదించిన ఒక తీర్మానంలో బోర్డు, ప్రణాళికా సంఘానికి పై విధంగా సిఫార్సు చేసింది.

—o—

ఖాట్మండులో రాష్ట్రపతి: చైనాప్రతినిధుల హాజరు

కాట్మండు, అక్టోబరు 13: 1962లో భారత చైనా సంఘర్షణ అనంతరం మొదటి సారిగా భారతనాయకుడొకరికి స్వాగతం యివ్వటానికి చైనా దవుత్యాధికారులు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

భారతరాష్ట్రపతి డా: జకీర్‌హుస్సేన్ నేపాల్ పర్యటనకై నేడు త్రిభువన్ విమానాశ్రయంలో దిగినప్పుడు ఆయనకు స్వాగతం పలికిన వారిలో చైనా దవుత్య ప్రతినిధులు, పరిశీలకులు కూడా వున్నారు. పాకిస్తాన్ అధికారులు కూడా విమానాశ్రయానికి వచ్చారు. (యు. ఎన్. ఐ.)

చిత్రతరంగిణి.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.15 పురాణకాలక్షేపం 6.30 కర్నాటక 7.15 సంగీతములు 8.00 పింజమూరి సత్యనారాయణ 8.15 మహాత్ముని సత్యాగ్రహసిద్ధాంతం 8.40 ప్రాదేశిక్ సుగం సంగీత్ 9.30 "రుక్మిణి కల్యాణం" 10.35 జనగణమన.

మద్రాసు-2

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 వయొలిన్ 8.45 గీతమంజరి 9.15 వీణ 9.45 సరస్వతీ శ్రీనివాస్ 10.30 హార్మోనీ.

మ. 12.00 వీణ 12.30 పాటశాలలకు 1.00 స్త్రీలకు 1.30 వార్తాగోష్ఠి 1.45 చిత్రగానం.

సా. 6.30 పిల్లపాట్లు 6.45 చిత్రనాదం 8.15 "దుభాషీడు" 8.45 రూపకము 11.00 జనగణమన.

రాజస్థాన్ జిలాలో దీపావళి లేదు

జైపూర్, అక్టోబరు 13: రాజస్థాన్‌లో మర్యాదకానికి గురి అయిన సరిపాడ్డు జిల్లా బార్మర్‌లో ఈ దీపావళి దీపావళి వేడుకలు జరగవు.

జిల్లా కలక్టరు జరిపిన ఎంక్వాయరీ అధికారుల, శాసన సభ్యుల, జిల్లా అధికారుల సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది.

—o—

దౌర్జన్యంగా ధాన్య సేకరణ

కటక్, అక్టోబరు 13 మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో లాజలిగిరి ప్రాంతంలోని భూమిలేని రైతులు భూస్వాములనుండి, ధాన్యం వున్నవారినుండి బలవంతంగా ఆహార ధాన్యాలను లాక్కొంటున్నట్లు తెలుస్తున్నది.

—o—

ఒలింపిక్ ఆటలకు ప్రారంభోత్సవం

మెక్సికోసిటీ, అక్టోబరు 13 19వ ఒలింపిక్ ఆటలకు మెక్సికో అధ్యక్షుడు గుస్తావ్ డియాజ్ వోర్డాజ్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు. అమెరికా కనుగొనబడి నిన్నటికి 476 సంవత్సరాలయింది. ఈ ఉత్సవ సందర్భంగా ఒలింపిక్ ఆటలకు నిన్న ప్రారంభోత్సవం జరిగింది.

—o—

జయప్రకాశ్ వివరణ

పాట్నా, అక్టోబరు 13 తాము అధికారంలోకి వస్తే రాజకీయాలకు, పార్టీలకు దూరంగా ఉన్న రాజకీయాలనుంచి విరమించలేమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ నిన్న పేర్కొన్నారు.

"ఇది అంతా రాజకీయాలే —సర్వోదయ రాజకీయమే నేను సోషలిస్టు పార్టీలో ఉన్నప్పుడు ఎన్నికలలో పోటీ చేయరాదని నిర్ణయించుకున్నాను" అని ఆయన అన్నారు.



TRW

సైకిల్ టైర్లు, ట్యూబులనే ఉపయోగించండి

ఇవి స్వల్పవ్యయముతో అధిక ప్రయోజనకారి

ట్రివేంద్రం రబ్బర్ వర్క్స్ లిమిటెడ్

ట్రివేంద్రం-7.

SISTA'S-TRW-112-TEL

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్ మెరిరన్ టైల్ డిస్ట్రిబ్యూటర్లు,

తెనాలి (ఎ.పి.) బ్రాంచి: 65/49 ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

అమ్మకి కళ్లకి సుఖంగా వుండే వెలుతురు కావాలి

అమ్మకి కళ్లకసలు అంతే చాలా యిష్టము. రాత్రులయందు కూడ కుట్టుపనే చేయాలని ప్రయత్నిస్తే కళ్లకు అంత అలసట నివ్వకూడదని చెప్పితే, ఫిలిప్స్ ఆర్జంటా బల్బుల వెలుతురులో కుట్టితే, తన కళ్లకు అలసట అనే మాట వుండదు గదా అని అడ్డు చెప్తూంటుంది.

ఫిలిప్స్ ఆర్జంటా బల్బులకు విశిష్టమైన తెల్లటి పూత వుంది. అందువలన:

1. కళ్లు జిగేలుమనవు
2. నల్లని నీడలు పడవు
3. వెలుతురు సరిసమానంగా వ్యాపిస్తుంది.

కేవలము అమ్మకే కాదు...ఫిలిప్స్ ఆర్జంటా బల్బులు ఇంట్లో అందరికీ కంటికి సుఖకరమైన వెలుతురు నిస్తాయి. ఫిలిప్స్ ఆర్జంటా బల్బులు 40, 60 మరియు 100 వాట్‌లలో లభిస్తాయి.

ఆర్జంటా బల్బులే గాకుండా, పూతలేని మామూలు బల్బులు, ఫ్లోరెసెంట్ ట్యూబులు, పెట్రోమాక్స్ లాంప్‌లు మరియు ప్రత్యేక అవసరములకు పరిశోధనా శాలలకు కూడా ఫిలిప్స్ వారు తయారు చేస్తున్నారు.

PHIL.7653

ఫిలిప్స్ ఆర్జంటా

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ కంటికి సుఖకరమైన వెలుతురు సాటిలేనిది

రాజకీయ పక్షులు జనసమ్మతమైన ధరలకు

ఏస్ రూ. 9.98 నూలు

చాయిస్ రూ. 13.98 సున్నితమైనవి నూలు

కాట్రిల్ రూ. 32.98 టెర్రికాట్

ప్రైమా రూ. 44.98 జర్దిన 'వినారిస్'

పైన సూచింపబడిన ధరలు అర్థచేతులకు, అమ్మకపు పన్నుతోచేరి, అదనపు ధరకు పూర్తిచేతులవి లభిస్తాయి.

(వినార్) సైడెన్ స్టికర్

విశిష్టతరు నాగరికతకు మార్గదర్శకులు

వినార్ లిమిటెడ్, కలకత్తా 16. V 4404-H

ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక పర్యవేక్షణ

ఫల్లికి పర్క్స్ ప్రాజెక్టు బిల్డింగ్ డివాట్మెంటు

కిలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ

కర్నూలుజిల్లా శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని వ్యాన్యాలకు యీ దిగువ నుదహరించిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఉద్యోగం పేరు	ఖాళీల సంఖ్య	విద్యార్హతలు, పరతు నిబంధనలు
[illegible] అసిస్టెంట్లు.	3	[illegible] గ్రాడ్యుయేట్లు సేచురల్ సైన్సు [illegible] శాఖలు ఇంగ్లీషు
[illegible] తెలుగు పండిట్ గ్రేడు I.	1	రాష్ట్రంలోని సంగణన పొందిన [illegible] యూనివర్సిటీలో అయినా పార్టు—2 కింద సదరు భాషలో డిగ్రీ. రాష్ట్రంలో యూనివర్సిటీ టీచింగ్ డిగ్రీ, [illegible]
		2. మెయిన్ సబ్జెక్టుగా తెలుగుతో రాష్ట్రంలో యూనివర్సిటీ కోరియంటల్ టైటిల్ మరియు [illegible] ప్రదేశంగా పండిట్ ట్రేనింగ్ పొంది వుండవలెను. లేదా సెకండరీ గ్రేడు ట్రేనింగ్ లేదా ఎలిమెంటరీ గ్రేడు ట్రేనింగ్.
3 తెలుగు పండిట్ గ్రేడు II.	1	డి. వో. యుల్ (తెలుగు) లేదా సమానమైన పరీక్ష, పండిట్ ట్రేనింగ్ ప్రదేశంగా, పూర్తిచేసి వుండవలెను. లేదా సెకండరీ గ్రేడు ట్రేనింగ్ లేదా ఎలిమెంటరీ గ్రేడు ట్రేనింగ్.
4 హిందీ పండిట్ గ్రేడు- II.	1	హైదరాబాదీ హిందీ ప్రచార సభ, హిందీ భూషణ, దీన్నమో లేదా సమానమైన పరీక్ష ట్రేనింగ్ అర్హతలు.
5 ఫిజికల్ ట్రయినింగ్ బోధకుడు. గ్రేడు- II.	1	లోయరు గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో గవర్నమెంటు టీచర్సు సర్టిఫికెట్ లేదా సమానమైన పరీక్ష.

దరఖాస్తుదారులు తమ స్వంత బట్టులపై [illegible] స్వంతగ్యారంటీ పోజరు కావలయును.

దరఖాస్తులు పాదా కాగితముమీద అభ్యర్థులు సహస్తాలతో దిగువ వివరాలతో వ్రాసి పంపవలయును.

1. దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు
2. అభ్యర్థి హోర్డి పేరు (పెద్ద అక్షరములలో)
3. వయస్సు [illegible] తేదీ.
4. [illegible] నెంబర్ [illegible] తేదీ.
5. [illegible] తేదీ.
6. [illegible] పాఠశాలలు కులాలకు, పిల్లలు తెగలకుచెందిన, సర్టిఫికేట్ [illegible]
7. విద్యార్థులు చదివిన [illegible]
8. [illegible] ఉద్యోగ వివరాలు.
9. [illegible]

[illegible] —11—67 తేదీ 18 సా. నుండి 30 సా. లోపు వుండవలెను. పిల్లలు కులాలకు, పిల్లలు తెగలకు [illegible] సరఫరా చేయబడుతుంది. [illegible] సమర్పించడమగును.

గంభాన్తులు సూపరింటెండింగ్ యింజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు సర్కిల్ (సివిల్) శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ (పోస్టు), కర్నూలుజిల్లా వారి ఆఫీసులో తేది 25—10—68 లోగా చేరులాగున పంపుకొనవలయును.

జి. రాజారావు,

సూపరింటెండింగ్ యింజనీరు.

భారత ప్రతిష్ఠ పెంపునకు కృషి

రాష్ట్రపతి ఉద్బోధ

కాట్మాండూ, అక్టోబర్ 13 : భారత ప్రతిష్ఠనుమడించి,భారత—నేపాల్ స్నేహం బలపడే విధంగా కృషి చేయవలసిందని ప్రస్తుతం యిక్కడ ఉన్న భారత రాష్ట్రపతిడాక్టర్ జాకిర్ హుస్సేన్ యిక్కడి భారత దౌత్య కార్యాలయం అధికారులను ఉద్బోధించారు.

దౌత్య కార్యాలయంలో ఉద్యోగులనుద్దేశించి ప్రసంగిస్తూ, యితరుల అభిప్రాయాలపట్ల ఎల్లప్పుడు సహనం, సానుభూతి చూపవలె ఆయన చెప్పారు.

భారత్, నేపాల్-సన్నిహిత స్నేహం గల దేశాలని నొక్కి చెబుతూ, యిక్కడ ఉన్న భారతీయులు ఈ దేశ ప్రజలు చూపే స్నేహానికి తగినట్లుగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

రాజ అతిథి గృహానికి వెళ్లే ముందు ఆయన దౌత్య కార్యాలయం అంతా తిరిగారు.

నేపాల్ ప్రధాని శ్రీ సూర్య బహదూర్ థాపా విన్న సాయంత్రం రాష్ట్రపతిని రాజ అతిథి గృహంలో కలుసుకున్నారు. ఆయన రాష్ట్రపతితో సుమారుఅరగంటసేపుఉన్నారు.

భారత్ నేపాల్ సమిష్టి విపణి

—భారత్ ఆశాభావం

కాట్మాండూ, అక్టోబర్ 13—

భారత్, నేపాల్‌ల మధ్య సమిష్టి విపణి ఏర్పడేటంతగా ఉభయ దేశాలమధ్య పరస్పర సంబంధాలు పెంపొందగలవని భారత్ ఆశిస్తున్నదని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ వెంట యిక్కడికు వచ్చిన అధికార ప్రతినిధి చెప్పారు.

ఉభయ దేశాల మధ్య సరిహద్దును మూసివేయడం గురించిన వూహాగానాల వార్తలను ఆయన దృష్టికి తేగా ఆయన పై విధంగా పేర్కొన్నారు.

సరిహద్దును మూసివేసే ప్రశ్నలేదని ఆయన అన్నారు. వర్తకానికి సంబంధించిన సమస్యలపై చర్చకు వాణిజ్య మంత్రి శ్రీదినేష్ సింగ్ ఆహ్వానంపై ఒక నేపాలీ ప్రతినిధి వర్గం త్వరలో ఢిల్లీ వెడుతుందని ఆయన చెప్పారు.

భారత్‌లో ఉండి తమ కార్యకలాపాలు సాగిస్తున్న నేపాలీ కమ్యూనిస్టులపై భారత ప్రభుత్వం ఏమి చర్య గైకొంటుందని అడగ్గా,నేపాల్ ప్రభుత్వం గనుక ప్రత్యేకంగా కోరితే, కమ్యూనిస్టులపైనే గాక, నేపాల్ ప్రయోజనాలకు భంగం కలిగించే అందరిమీదా భారత ప్రభుత్వం భారతీయ చట్టంప్రకారం చర్యగైకొంటుందని ఆయన తెలిపారు.

నేపాల్‌లోని భారతీయులపై నిర్బంధాలను గురించి ప్రస్తావిస్తూ, నేపాల్ సార్వభౌమత్వ ప్రతిపత్తిగల దేశమని, దేశంలో బయటివారి చర్యలను పరిమితం చేసే అధికారం దానికి కలదని అధికార ప్రతినిధి అన్నారు. ఏమైనా ఉభయ దేశాల మధ్య సంబంధాలు వానాటికీ బలపడ గలవని ఆయ విశ్వాసమన్నారు.

నేపాల్‌లోని భారతీయులకు యాజమాన్య హక్కులు

నేపాల్‌లో స్థిరపడి, స్థిరచరాస్తులు గల భారతీయులకు యాజమాన్య హక్కులు ఇవ్వాలని భారత్ చేసిన ప్రతిపాదనకు నేపాల్ అంగీకరించినట్టు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత్—నేపాల్ స్నేహ సంబంధాలను పటిష్ఠం చేయడం కోసం అత్యున్నత స్థాయిలో సంబంధాలు, పర్యటనలు జరిపే విధానంలో భాగంగా రాష్ట్రపతి యిప్పుడు నేపాల్ వచ్చారని భారతీయ ప్రతినిధి చెప్పారు.

భారత—నేపాల్ మధ్య 'అపరిష్కృత సమస్య' లేవీ లేవని ఆయన అన్నారు. భారతీయ వర్తకులు నేపాల్‌లో పెట్టుబడులు చేస్తే భారత్‌కు ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆయన తెలిపారు.

భారత్‌నుంచి, నేపాల్‌లోని హ్యాండ్‌లూమ్ వర్తకులకు రైలు మార్గాన్ని విస్తరించే విషయమై ఉభయ దేశాల అధికారులు త్వరలో చర్చలు జరపవచ్చునని ఆయన అన్నారు.

నేపాల్-భారత్ సరిహద్దులో నేరాలు

అదుపునకు చర్యలు: ఠవానీ హామీ

పాట్నా, అక్టోబరు 13 : భారత్—నేపాల్ సరిహద్దులో నానాటికి పెరుగుతున్న దొంగ రవాణా, నేరాలు, మత విషయిక ఉద్రిక్తతల పట్ల దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ మొన్న ఇక్కడ ఆందోళన వ్యక్తం చేశారు.

ఉత్తర బీహార్ అభివృద్ధి మండలి తరపున తమను కలుసుకున్న ప్రతినిధి వర్గంతోమాట్లాడుతూ, నేరాలను అణచివేయడానికి పాలక వర్గం చర్యలు గైకొనగలదని చెప్పారు.

ముజాఫర్‌పూర్ జిల్లా ముషా హరిజ్జాకు నక్సల్‌బరీ పద్ధతి రైతు కల్లోలం జరగవచ్చునని, అలాంటి సంఘటనలు పునరావృతం త్వం కాకుండా నిరోధించవలసిందిగా అధికారులను ఆదేశించవలసిందని ప్రతినిధి వర్గం శ్రీ చవాన్‌ను కోరింది.

స్నేహ వారధులు: ప్రధాని వివరణ

(1 వ పేజీ తరువాయి)

కొలంబియా, వెనిజులా, ట్రినిడాడ్‌ల పర్యటన వల్ల కలిగే అనుభవం ఏ మాత్రం గోచరించని చిరునవ్వుతో భారత ప్రధాని వచ్చినప్పుడు, గయానా ప్రజలు హార్దంతో స్వాగత మిచ్చారు.

ఆమె యిక్కడకు నిన్న మధ్యాహ్నంవచ్చారు. అప్పటి నుంచి ఆమె ప్రజలతో కలిసిపోయి వారి యోగ క్షేమాలు అడుగుతూ, పిల్లలను ముద్దుగాడుతూ, యితరులతో కరచాలనం చేస్తూ ఉల్లాసంగా గడిపారు.

బరోడా బ్యాంకు మేనేజర్ ఎనిమిదేళ్ల కుమార్తె విరాజ దేశాయ్ శ్రీమతి గాంధికి పౌర సన్మానం జరిగిన ప్రామెనెడ్ గార్డెన్స్‌లో పోలీస్ వలయాన్ని బేధించుకుని ఆమెను ఒక గులాబి మొగ్గ బహూకరించగా, ప్రధాని ఆ బాలికను ముద్దాడారు.

ఆ బాలిక తమ్ముడు విపుల్ సోదరి వెనకరాగా అతన్ని ఆమె పలకరించారు.

ఘనస్వాగతం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యిక్కడకు వచ్చినప్పుడు ఎట్‌కిన్‌సన్ విమానాశ్రయంలో అన్ని జాతులకు చెందిన వేలాది ప్రజలు అఖండ స్వాగతమిచ్చారు.

పరిసర ప్రాంతాలనుంచి వచ్చిన వారితో జార్జిటవున్ నగరం నిన్న కిటకిటలాడిపోయింది. నగర మంతటా భారత త్రివర్ణ పతాకాంతో అలంకరించారు.

విమానాశ్రయం నుంచి నగరానికి గల 26 మైళ్ల మార్గం పొడవునా గ్రామస్థులు బారులుతీరి ప్రధానికి హార్దధ్వానాలతో స్వాగత మిచ్చారు.

గయానా ప్రధాని శ్రీ పోర్బిస్ బర్న్‌హామ్ శ్రీమతి గాంధి విమానంలో నుంచి దిగుతున్నప్పుడు స్వాగత మివ్వగా, అక్కడ చేరిన అశేష ప్రజానీకం హార్దధ్వానాలు చేస్తూ నృత్యం చేశారు.

ప్రధాని బర్న్‌హామ్ స్వాగతోపన్యాసానికి శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, వర్తమాన దేశాలకు అత్యవసరమైన స్నేహాన్ని పునరుజ్జీవింప చేయడమే తమ పర్యటన లక్ష్యమని పేర్కొన్నారు.

శ్రీ బర్న్‌హామ్ మాట్లాడుతూ, చరిత్ర కారణంగా ఉభయ దేశాలు సామ్రాజ్యవాదుల కలయవని, యిప్పుడు స్వాతంత్ర్యం ఉభయ దేశాలు సన్నిహితమైనవని పేర్కొన్నారు.

స్వాగత సభ అనంతరం శ్రీమతి గాంధి చిరునవ్వుతో కొంతసేపు ప్రజలలో తిరుగాడారు. ఆ కొద్ది నిముషాల తర్వాత అధికార బృందం అక్కడ నుంచి పొరవన్మాన స్థలికి వెళ్లిపోయింది.

బరౌనీ తైల శుద్ధి కర్మాగారం

బరౌనీ, అక్టోబర్ 13 : సోమవారం నుంచి బరౌనీ నూనెశుద్ధి కర్మాగారం మూతపడే ప్రమాదం ఏర్పడి ఉన్నదని కనరల్ మానేజర్ జనరల్ చంద్ ఎస్ దాస్ ప్రకటించారు. అస్సాం, బెంగాల్‌లతో వరదల మూలంగా ముడితైలం సరఫరా కావాల్సిన గొట్టాలు దెబ్బతిన్నాయి. సోమవారం నాటికి యీ గొట్టాల ద్వారా ముడితైలం కనుకరాకపోతే కర్మాగారంలోనివడపోతయూనిట్ మూతపడక తప్పదు అని ఆయన ప్రకటించారు. అయితే తతిమ్మా యూనిట్‌లు అన్నీ పని చేస్తాయి.

సూయజ్‌లో చిక్కుకున్న భారత్ గోధుమల నౌక

తరలింపు ఒప్పందం అమలు వాయిదాకు కైరో నిర్ణయం: అమెరికా వైఖరిదృష్ట్యా చర్య

కైరో, అక్టోబర్ 13—

సూయజ్ కాల్వలో నిలిచిపోయిన పరకుల నౌకలలో ఒక దానినుంచి అమెరికన్ గోధుమలను రవాణా చేయడానికి భారత్ కుదుర్చుకున్న ఒప్పందం అమలును సమైక్య అరబ్ రిపబ్లిక్ నిరవధికంగా వాయిదా వేసినట్టు అల్ అహ్రాం పత్రిక నిన్న తెలిపింది.

27 వేల టన్నుల మేరకు సరుకు వున్న ఈ నౌక గత సంవత్సరం జూన్‌లో ఆరు రోజుల పాటు యుద్ధం జరిగినప్పటి నుంచి సూయజ్‌కాల్వలో నిలిచిపోయి వున్నది.

అమెరికా ప్రభుత్వం ఈ ఒప్పందం నిబంధనలను ఇజ్రేల్‌కు తెలియపరచి, ఈ సరుకు విడుదలకు సూయజ్‌కాల్వలో ఈజిప్టు నౌకలు ప్రయాణించగలవని ఇజ్రేల్‌కుచెప్పడం ద్వారా అవసరం భించిన వైఖరి దృష్ట్యా సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అల్‌అహ్రాం పత్రిక చెప్పడించింది.

సూయజ్‌కాల్వపై సమైక్య అరబ్‌రిపబ్లిక్‌కు సంపూర్ణాధికారం కలదని, ఈజిప్టు మార్గం విషయంలో అమెరికాకు ఏలాంటి సంబంధంలేదని, కాల్వపై ఎలాంటి హక్కు లేదని ఈ పత్రిక తెలిపింది.

అరబ్ రాజధానులలో అమెరికా పట్ల వ్యతిరేకత

ఇజ్రేల్‌కు ఫాంటమ్‌జట్ విమానాలు విక్రయానికి చర్చలు ప్రారంభిస్తూన్నట్టు అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించడంతో అరబ్ రాజధానులలో అమెరికాకు వ్యతిరేకదోరణి ప్రబలినట్టు తెలుస్తున్నది.

15 మాసాలుగా కొనసాగుతున్న మధ్య ప్రాచ్యం సంక్షోభం రాజకీయ పరిష్కారాన్ని ఆశిస్తున్న అరబ్ యిప్పుడు అమెరికా తీసుకున్న నిర్ణయంవల్ల సంప్రతింపులద్వారా పరిష్కారానికి ఇజ్రేల్‌కువాంచ వున్నట్టయితే దానికి ఇది అవరోధం కలిగిస్తుందన్న కారణంగా అమెరికా పట్ల ఆగ్రహంతో వున్నారు.

సినాయ్‌తోసహా ఆక్రమితఅరబ్ భూభాగాలన్నింటిని పటిష్ఠం చేసుకొనవలసిన ఆవశ్యకతను గురించి ఇజ్రేల్ రక్షణ మంత్రి డయాన్ ఇటీలి చేసిన ప్రసంగాలు, రాజకీయ పరిష్కారపకాశాలు కలవన్న అరబ్‌ల ఆశాలను వమ్ము చేసినా.

ఇప్పుడు ఫాంటమ్‌జట్ విమానాల విక్రయంవల్ల ఇజ్రేల్ వైఖరి మరింత కటినం కాగలదని అరబ్‌లు భావిస్తున్నారు.

రాజకీయ పరిష్కారపకాశాలు అంతగా లేక పోయినా, ఒక వైపు దేశపునర్నిర్మాణ కృషిని, సాయుధ సన్నద్ధతను కొనసాగిస్తూ సంప్రతింపులకు సదా సంసిద్ధంగా వుండాలన్నది అరబ్ రిపబ్లిక్ అధికార విధానంగా కానవస్తున్నది.

అధ్యక్షుడు నాసర్ మొన్న రాత్రి అరబ్ సోషలిస్టు కేంద్ర సంఘ సమావేశంలో మాట్లాడుతూ, శాంతియుతమైన, గౌరవప్రదమైన పరిష్కారం కుదరనందున అరబ్ రిపబ్లిక్ ఆక్రమిత భూభాగాల విమోచనకు బలప్రయోగం చేయడం మినహా గత్యంతరంలేదని అన్నారు.

అపోలో-7లో కెప్టన్ 'షిరా'కు జలుబు

హ్యూస్టన్ కేంద్రం, అక్టోబరు 13 : అపోలో—7 అంతరిక్షంలో వున్న రెండురోజు వ్యోమగాములకు బయట నియుమ్మండలం ఏమీ కన్పించటం లేదు. వారి నవుకకిటికీల మీద బూజుబూజుగా దుమ్ముపడ్డట్లు అణు సముదాయమేదో పేరుకొనిపోయి దృశ్యాలు కానరావటం లేదు అని కేప్టెన్ షిరా ప్రకటించారు.

కేప్టెన్ షిరాకు జలుబుచేసిందని ఆస్ట్రిస్ మాత్రలు మింగవలసి వచ్చిందని భూమిపై కేంద్రానికి తెలియజేశారు.

అంతరిక్షంలో మున్ముందు చంద్రమండలం కక్ష్యలో యురుక్కుపోయిన యురువురు రోజసీ యాత్రికులను రక్షించే కార్యక్రమంస్థానే సాటర్న్ ద్వితీయ అంచీ రాకెట్ శిథిలాలను వెన్నడి కలుసుకొనడం కార్యక్రమాన్ని నిర్వహించేలందుకు కేప్టన్ షిరా ప్రయత్నం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నౌకను ఓలివిజన్‌పై కనుపడకుండా తప్పించి దాని యొక్క పెద్ద రాకెట్‌ను ప్రేల్చి ముందుకు కాటర్న్ రాకెట్ శిథిలాలు తిరుగాడుతున్న దిశగా నడిపే కృషిని చేస్తున్నారు. 'మేం అంతా చాలా కులాసాగా కార్యక్రమాలు నెరవుతున్నాం'అని కేప్టెన్ షిరా చెప్పారు.

హైదరాబాద్‌లో పేకాట జూదగాండ్ల పట్టివేత

ఒకేసారి 11 మంది అరెస్టు: 50 వేల నగదు స్వాధీనం

హైదరాబాద్, అక్టోబరు 13: నిన్న రాత్రి నగరంలోని ఒక పెద్ద హోటలులో పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు పట్టుకుని వారి వద్ద నుండి 50000 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఇంత పెద్దదాడి గత 10 సంవత్సరాలలో జరుగ లేదని భావిస్తున్నారు.

పేకాడేవారిలో కొందరు గుర్రపు పందాలకై బెంగుళూరు, బొంబాయి, ప్రాంతాల నుండి వచ్చినట్లు తెలుస్తున్నది. వారిని అరెస్టు చేసి, ఆ తరువాత జామీను పై విడదల చేశారు. (యు. ఎస్. ఐ.)

వైద్య విద్యా సంఘం ఏర్పాటు

కేంద్రప్రభుత్వం చే పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 13: వైద్య విద్యా సంఘం నియమించటంపై కేంద్ర ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

దేశంలో వైద్య విద్యకు సంబంధించిన సమస్యలన్నింటిని యీ సంఘం పరిశీలిస్తుందని తెలుస్తున్నది.

1967 సంవత్సరాంతానికి దేశంలో 91 వైద్య కళాశాలలు వున్నాయి. వీటిలో సుమారు 11500 మంది విద్యనభ్యసించారు. ఆ తరువాత మరొక వైద్య కళాశాలను తెరిచారు.

50 లక్షల జనాభాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేస్తే ప్రతి 3500 మందికి ఒక వైద్యుడు వుండాలనే లక్ష్యం సాధించటానికి వీలు కలుగుతుందని మొదలియార్ సంఘం సూచించింది.

దేశంలో వైద్య అవసరాలను తీర్చటానికై నాల్గవ ప్రణాళికలో 10 కొత్త వైద్య కళాశాలలు స్థాపించాలన్న ప్రతిపాదన వున్నది. 1981 నాటికి అఖిలభారత వైద్య సర్వీసును కూడ ఏర్పాటు చేయాలని సంకల్పించారు.

"భారత్ సర్కస్"

డి ఐ. జి. చే ప్రారంభం

విజయవాడ, అక్టోబర్ 13 : భారత్ సర్కస్‌కు నిన్న రాత్రి డి. ఐ. జి. శ్రీ అబ్దుల్ సలాంఖాన్ ప్రారంభోత్సవం చేశారు.

పోలీస్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన యీ సర్కస్‌కు 11 మంది పార్లమెంటు సభ్యులతో సహా అనేక మంది పురప్రముఖులు హాజరైనారు. మొదటి నుండి చివరి వరకు సర్కస్ కార్యక్రమం అత్యంత ఆకర్షణీయంగా ఉంది.

అంతకు ముందు శ్రీ అబ్దుల్ సలాంఖాన్ పారిశ్రామిక ప్రదర్శనంలో 'ఎస్' బీడి స్టాలుకు ప్రారంభోత్సవం చేశారు.

* ఈ సర్కస్‌ను చూచి తాము మున్నెన్నడూ ఇలాంటి అద్భుతాలను చూచి వుండలేదని వేనోళ్ళ ప్రశంసిస్తున్నారు.

* ఈ సర్కస్ ప్రదర్శనలను వీక్షించినప్రజలు, పత్రికా ప్రతినిధులు, అధికారులు భయంకరమైన ఈ బ్యాలెన్సు, స్టీట్సును తాము ఎక్కడా చూడలేదంటున్నారు.

* ఇంత ఆకర్షణీయమైన సర్కస్ ప్రదర్శనలు తాము లోగడ చూడలేదని పార్లమెంటరీ కమిటీ సభ్యులే ప్రశంసించారు.

నేడే తప్పక చూడండి!

భారత్ సర్కస్

ఫోన్ 7201

(ఆసియాలో కెల్లా గొప్ప ప్రదర్శన)

విజయవాడ - లబ్బీపేట పశువుల ఆసుపత్రిదగ్గర



ఈ నెల 14 నుండి 23 వరకూ రోజూ 3 ఆటలు

మ॥ 3; సా॥ 6-30; రా॥ 9-30 గంటలకు

*

ప్రవేశ రుసుం

స్పెషల్ క్లాసు రు. 4-00; 1 వ తరగతి: రు. 3-00; 2 వ తరగతి: రు. 2-00; గ్యాలరీ/నేల: రు. 1-00.

3 నుండి 8 సంవత్సరముల లోపు పిల్లలకు

స్పెషల్ క్లాసు: రు. 2-00; 1 వ తరగతి: రు. 1-50; 2 వ తరగతి: రు. 1-25; గ్యాలరీ/నేల: రు. 0-70.

రోజూ ఉ: 8 గంటల నుండి మ: 11 గంటల వరకు

మొదటి రెండు తరగతులకు సర్కస్ ఆఫీసులో అడ్వాన్సు బుకింగ్ కలదు.

—SUVARNA

గుంటూరు ప్రాంత వాసుల డయాబిటీస్ (మూత్రవ్యాధి) రోగులకు శుభ వార్త!

పంచదార—అన్నం నిషేధం లేదు

మూత్రవ్యాధి (డయాబిటీస్) నివారణలో భారతదేశమంతటా సంతోషారంభపర్య ప్రఖ్యాతి పొందిన శ్రీ ఎస్.ఎం.కాద్రి గుంటూరు పాంత వాసుల కోరికపై అక్టోబరు 15 నుండి కొద్దిరోజులు మాత్రమే గుంటూరులో క్యాంపు చేస్తున్నారు. కొద్ది మోతాదులతోనే గుణం కనుపించగల ఈ మందుకై వెంటనే సంప్రదించండి.

సంప్రదించు వేళలు : ఉ: 9 నుండి 1 గం: వరకు సా: 4 నుండి 7 గం: వరకు.

ఎమ్.ఎస్.పాషా, మేనేజరు. క్యాంపు: హోటల్ శంకర్, బ్రాడీపేట, గుంటూరు-2.

H. O. హైదరాబాద్—23. ఫోన్ : 712 అండ్ 446.

లాభదాయకం అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, సహాయపరిశ్రమగాకాని ఏ పరిశ్రమ ప్రారంభించదలచుకున్నవారు 'అధునాతన కుటీరపరిశ్రమలు' అను తెలుగుగ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, మరిదార్థాలు దొరుకుచోట్లు, యంత్రాలు వాటిదాన పద్ధతిని తెప్పించుకోవడం, లఘుపరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా యివ్వో విషయాలు దీనిలో వున్నాయి. 960 పుటలు; 350 బొమ్మలు, గుడ బైండ్ ప్రతిధర రూ. 15-50, తపాలా ఖర్చు రూ. 2-00. ఇతర ప్రతులు: ఇంగ్లీష్, మరాఠీ రూ.15-50, హిందీ, రూ. 16-00. తమిళం 16-00.

COTTAGE INDUSTRY (AOF-65) P. B. 1262, Felind Recruiting office, Near Red Fort, Subhas Marg. Delhi-6: Telephone: 262835.



దాని మీద జాన్సన్స్* బెల్లడొనా ప్లాస్టర్ అంటించండి

వెంటనే ఉపశమనము కలుగుతుంది!

పెపు నొప్పి, ఎదిగే కురుపులు, కండరములలో పట్టు, పందులలో వాపు, వీటికి అత్యుత్తమమైనది

జాన్సన్స్ బెల్లడొనా ప్లాస్టర్ అంటించుటకు తయారుగా వుంటుంది. దానిని వేడి చేయనక్కర్లేదు, లేక గుడ్డ మీద పట్టించనక్కర్లేదు. దాని మీద వున్న ప్లాస్టిక్ కాగితమును రిపి, బాధగల భాగము మీద ప్లాస్టరును అంటించండి. బెల్లడొనా ప్లాస్టర్ వెంటనే వేడి నిచ్చి నివారణ కలిగిస్తుంది, హాయి నిస్తుంది! ప్లాస్టర్ మీద వున్న రంధ్రముల వలన చర్మము మీద గాలి తగుటకు వీలుగా వుంటుంది.

జాన్సన్స్ బెల్లడొనా ప్లాస్టర్‌ను ఎల్లప్పుడూ ఇంట్లో సిద్ధంగా వుంచుకోండి!

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, 30 ఫోర్డెడ్ స్ట్రీట్, బొంబాయి-26

*ట్రేడ్‌మార్కు © J&J India 68

హృదయ కండరానికి బలం ఇవ్వగల 'పదార్థం'

బొంబాయి పరిశోధనాలయంలో కనుగొన్నట్లు ప్రకటన

బొంబాయి, అక్టోబరు 13 : బొంబాయిలోని రసాయనిక పారిశ్రామిక పోషధుల పరిశోధనాలయంలో (సి. ఐ. ఎల్. ఎ) హృదయ కండరాలకు బలం చేకూర్చే పదార్థాన్ని కనుగొనడం జరిగింది.

హృదయ కండరాలకు సంబంధించిన బలహీనతలను అరుగుదలను యీ పదార్థం తొలగించుతుందని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఇది హృదయానికి బలం యిస్తుందే గాని రోగ నివారిణి కాదని పరిశోధకులు చెప్పారు. ఈ పదార్థమును స్వజాతి హృదయం నుంచే తయారు చేయడం జరిగిందని డా. కె. ఏ. హమీద్ ప్రకటించారు.

నోబుల్ బహుమతి గ్రహీత డా. స్వెంట్ జ్యార్జి చేసిన సూచననుసరించి యీ పరిశోధనాలయంలో యీ పదార్థాన్ని కనుగొనడం జరిగింది.

గుండె కండరం పని చేయక పోవడం చేతనే అకస్మాత్తు మరణాలు సంభవిస్తాయి. ఈ కండరం యొక్క తత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకుంటే తప్ప యిది దెబ్బతిన్నప్పుడు ఏమి చేయాలన్నది నిర్ధారణ చేయడం కష్టం.

మానవ హృదయ మొక్కటే నిరంతరం నిర్విరామంగా పని చేస్తుంది. సుమారు 60 వేల మైళ్ల పొడవున రక్తనాళాల్లో రక్తాన్ని యిది ప్రసరింప చేస్తుంది.

హృదయ కవాటం ఏడాదికి 70 లక్షల సార్లు తెరుచుకుంటూ మూసుకుంటూ పని చేస్తూ ఉంటుంది.

దీనికి తగు బలవర్ధకమైన పోషక పదార్థం అవసరమే మూడు సంవత్సరాల నిరంతర పరిశోధనానంతరం స్వజాతి హృదయం నుంచే హృదయాన్ని బలపరిచి కండరం అరుగుదలను తొలగించే పుష్టికర పదార్థం లభ్యమైందని డా. హమీద్ చెప్పారు.

—:o:—

కృష్ణ కాలవల్లో రెండు శవాలు

విజయవాడ, అక్టోబర్ 13 : నిన్నమధ్యాహ్నం సుమారు 12.30 గంటలప్పుడు ఒక బాలుని శవం రబీస్‌కాలువలో కొట్టుకొని పోవటం హనుమాన్‌పేటలోని రబీస్ కాలువ ప్రాంతపు జనం చూచారు. ఈ బాలునికి 6 సంవత్సరాలుఉంటాయని,ఒక ట్రవుజరు, తెల్ల చొక్కా వుంది. ఇది ఎక్కడనుంచి వచ్చిందో తెలియదు.

ఈ లోగా ఉదయం ఎక్కడ నుండో కొట్టుకోవచ్చిన ఒక యువకుని శవం కృష్ణా బ్యారేజికి సమీపంలో కృష్ణా మెయిన్ కాలువ గట్టున పడివుంది. ఇతనికి సుమారు 25 సంవత్సరాలు ఉంటాయి. మెడవద్ద నెత్తురు ఉంది. పోలీసుఅధికారులు ఆ శవాన్ని బయటికి తీసి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు.

జ్ఞాపకం ఉంచుకోండి!

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు బాండ్లు-1980

అసలు మరియు వడ్డీ

6% వంతున

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వెల్లింపుకు పూచీ పడియున్నారు.

చందాల వసూలు మొదలు: తేదీ 14-10 68

చందాల వసూలు ఆగారు: తేది 19-10-69

చక్కని పెట్టుబడికి మంచి అవకాశము.

వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధికి సహకారి.

మీ నిల్వ ధనమును యీ బాండ్లలో పెట్టుబడి పెట్టండి.

బహు దొడ్డ వాగ్దానం

మీ అబ్బాయికి కాలేజీ చదువు చెప్పించడం. కాని ఎడ్యుకేషన్ యాన్యుఇటీ పాలసీతో ఇది సాధ్యం.

ఉదాహరణ : మీకు 30 సంవత్సరాలు, మీ కుర్రవానికి మూడేళ్లు వయస్సువున్నపుడు ఈ పాలసీని మీరు తీసుకొంటే మీ కుర్రవానికి 18 ఏళ్లు వచ్చి కాలేజి చదువు ప్రారంభం కాబోయే సమయంలో ఏడాదికి రెండుసార్లుగా 500 రూపాయల చొప్పున అయిదేళ్లు వరసగా మీకు సొమ్ము చెల్లించబడగలదు. దీనికంతా కలిసి, మీరు కట్టవలసింది నెలకు రు. 23.88 పైసలు మాత్రమే!

బోను, ఇతర విధాల కూడా మీరు డబ్బును దాచిపెట్టుకోవచ్చు. అయితే, జీవితభీమా వల్ల, డబ్బు అవసరం వచ్చే నాటికి ఒకవేళ మీరు లేకపోవడమే సంభవించినా, ఆ డబ్బు కావలసినవారికి అందగలదన్న సంగతి విదితమే. జీవితభీమావల్ల వొనగూరే ముఖ్యమైన లాభాలలో ఇదొకటి.

మీ యల్.ఐ.సి. ఏజెంటును నేడే కలుసుకోండి. అతడు మీ హితార్థి. మీకు సేవ చేసేందుకై శిక్షణ పొందినవాడు.

జీవిత బీమాకు ప్రతిగా మరొకటి లేదు